జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 1 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :229 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967


## కొత్త ఓటు కోసం 8.58 లక్షల


# దరఖాస్తులు




- ముగిసిన ఓటర్ల సవరణ గడువు
- రాష్ట్రంలో ముగిసిన ఓటర్ల క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ
- ఓట్ల తొలగింపు కోసం రికార్డు స్థాయిలో 48.12 లక్షల వినతులు
- మార్పులు, చేర్పుల కోసం 12.03 లక్షల దరఖాస్తుల స్వీకరణ

**అమరావతి**

రాష్ట్రంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. ఓటర్ల జాబితాలో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ గడువు ఆదివారం అర్ధరాత్రితో ముగిసింది. కొత్తగా ఓటుహక్కు పొందడానికి రాష్ట్రవ్యాప్తంగా భారీగా దరఖాస్తులు వచ్చాయి. అలాగే, అనర్హుల ఓట్ల తొలగింపునకు, మార్పులు చేర్పులకు లక్షల సంఖ్యలో వినతులు అందాయి. శనివారం సాయంత్రం వరకు అందిన దరఖాస్తుల వివరాలను ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటించింది. సెప్టెంబర్ 28 లోపు ఈ దరఖాస్తుల విచారణ పూర్తి చేస్తారు. అర్హుల పేర్లతో అక్టోబర్ 3న ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నారు. - మిగతా3లో



## ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాం

- సీజేపీ నిరసనలపై నిషేధానికి సుప్రీం నిరాకరణ
- సెప్టెంబర్ 5న కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నిరసనలపై నిషేధం కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణకు సుప్రీం నిరాకరణ
- ప్రతిఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడి
- విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఇతర విషయాలతో పాటు ఈ పిటిషన్‌ను కూడా సెప్టెంబర్ 10కి వాయిదా

# వెలిగొండ బంగారు కొండ

- వెలిగొండ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు
- నిమ్మల రామానాయుడిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్న సీఎం
- నిర్వాసితులు కూడా సంతోషంగా ఉండాలనేది తన ఆకాంక్ష అన్న చంద్రబాబు
- 'వాన కోసం ఆకాశం వైపు చూసిన రైతుల బాధలు చూశాం
- బోరు వేస్తే నీళ్ల పడక అప్పుల్లో కూరుకుపోయిన కుటుంబాలను చూశాం
- పనులు దొరక్క ఊరు విడిచి వెళ్లిన కూలీలనూ చూశాం



**వెలిగొండ**

వెలిగొండ బంగారు కొండ అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకున్నామని, ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పారు. కృష్ణమ్మ తెచ్చామని, కరవును తరిమికొడుతున్నామని తెలిపారు. '30 ఏళ్లకు మునుపు చంద్రబాబు అనే నేను 1996 మార్చిన భూమిపూజ చేశా, 30 సంవత్సరాల తర్వాత మొదటి దశ ప్రారంభించి జాతికి అంకితం చేశానని స్పష్టం చేశారు. వెలిగొండ సాగునీటి ప్రాజెక్టు తొలి దశను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. 2019లో గొడ్డలి పార్టీ రాకతో వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందని చంద్రబాబు విమర్శించారు. 2024లో వెలిగొండకు పట్టిన గ్రహణం వీడిందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం - మిగతా3లో



## నౌకాదళంలోకి మరో స్వదేశీ అస్త్రం

- ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు
- ఇండియన్ నేవీలోకి అధికారికంగా చేరిన నిపుణ్ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్
- సముద్ర గర్భంలో క్లిష్టమైన ఆపరేషన్లకు పెరిగిన బలం
- సబ్‌మెరైన్ రెస్క్యూలోనూ కీలకం
- హిందూ మహాసముద్ర ప్రాంతంలో పెరిగిన నేవీ సామర్థ్యం

## దేశంలో మళ్లీ వరుణుడి బీభత్సం



- తెలుగు రాష్ట్రాలకు వర్షాల హెచ్చరిక
- ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 5 వరకు పలు రాష్ట్రాల్లో వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడనం, చురుగ్గా నైరుతి రుతుపవనాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక

## రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులు




- నిబంధనలు సడలించే యోచనలో కేంద్ర ప్రభుత్వం!
- త్వరలో రక్షణ రంగంలోనూ విదేశీ పెట్టుబడుల ప్రవాహం
- నిబంధనల్ని సడలించే యోచనలో కేంద్రం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం
- 2029 నాటికి రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 3 లక్షల కోట్లను చేరుకోవడమే లక్ష్యం!



## మలేరియాపై భారత్ భారీ విజయం

- 10 ఏళ్లలో 80 శాతం తగ్గిన కేసులు..
- పదేళ్లలో 80 శాతం తగ్గిన మలేరియా కేసులు
- 80 శాతం తగ్గిన మలేరియా మరణాలు
- 155 నుంచి 33కు తగ్గిన సమస్యాత్మక జిల్లాలు
- 160 జిల్లాల్లో నమోదు కాని స్థానిక కేసులు
- 33 జిల్లాల్లోనే 64 శాతం కేసులు నమోదు

## పరిశ్రమలన్నీ పర్యావరణ నిబంధనలను

# తప్పక పాటించాలి




- ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు
- కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్
- రాష్ట్రంలో పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి
- రాష్ట్రంలో అన్ని పరిశ్రమలు 33 శాతం పచ్చదనం లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలన్న పవన్
- రాష్ట్ర ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని వ్యాఖ్య

**అమరావతి**

ఏపీ ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణశాఖల మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమలన్నీ పర్యావరణ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. 2026 గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పోర్టులు, సిమెంట్, మైనింగ్, ఎనర్జీ, ఆహార శుద్ధి, ప్లాస్టిక్, పేపర్, వస్త్రాలు తదితర రంగాలకు చెందిన సుమారు 3,400 పరిశ్రమలు, కంపెనీలు వేలాది ఎకరాల విస్తీర్ణంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ఆయన చెప్పారు.

ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని పవన్ కల్యాణ్ వివరించారు. తొలి విడతగా పైలట్ ప్రాజెక్టు కింద ఏపీ వ్యాప్తంగా 26 పరిశ్రమల్లో 129 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పెంపొందించే - మిగతా3లో



## నకిలీ ప్రారంభోత్సవాలు వైఎస్సార్సీపీకే సొంతం

- వెలిగొండ తన ఘనతంటూ జగన్ పోస్టు
- 2024లోనే గత ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభించిన వీడియో
- నీళ్లు లేని ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం ఏంటని ఎద్దేవా చేసిన లోకేశ్

**అమరావతి**

వెలిగొండ తన ఘనతంటూ జగన్ చేసిన పోస్టుకు మంత్రి నారా లోకేశ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 2024లో నీళ్లు లేకుండానే వెలిగొండ ప్రాజెక్టును జగన్ ప్రారంభించారని ఎద్దేవా చేశారు. జగన్ పోస్టులోని విజువల్స్‌ను నిశితంగా పరిశీలిస్తే అసలు విషయం అర్థమవుతుందని, నీరు లేని ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసి చరిత్ర సృష్టించారని విమర్శించారు. ఇది నకిలీ ప్రారంభోత్సవమని, ఇలాంటి ఘనత వైఎస్సార్సీపీకి మాత్రమే దక్కుతుందని లోకేశ్ సోషల్ మీడియా వేదికగా దుయ్యబట్టారు. వెలిగొండ ప్రాజెక్ట్ విషయంలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ఎదురుదాడి చేశారు. ఈ ప్రాజెక్ట్ ఘనతను - మిగతా3లో

# సూర్యనారాయణరాజు ఔదార్యం.. ఆదర్శం: ఎమ్మెల్యే పితాని

**గుమ్మలూరులో పి.హెచ్.సి ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన**
**సూర్యనారాయణ రాజు ఆసుపత్రి నిర్మాణానికి 50 సెంట్లు స్థలం దానం**
**గ్రామ అభివృద్ధికి దాతలు సాయం అవసరమని ఎమ్మెల్యే పితాని ప్రశంస**
**ఆసుపత్రి ఏర్పాటుతో అందుబాటులో ఆరోగ్య సేవలని ప్రజల హర్షం**
**ఆసుపత్రి ఏర్పాటు శుభ పరిణామం**
**ఆలస్యమైన అట్టహసంగా, వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం**



**పోడూరు, (ప్రజా జ్యోతి), - ఆగస్టు -31 :** పోడూరు మండలం గుమ్మలూరుకు చెందిన పేరిచర్ల సూర్యనారాయణరాజు ఔదార్యం అందరికీ ఆదర్శమని మాజీ మంత్రి, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. పోడూరు మండలం గుమ్మలూరులో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) ఆసుపత్రి భవన నిర్మాణానికి ఆయన నాయకులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ సూర్యనారాయణరాజు ఆసుపత్రి భవనానికి 50 సెంట్లు భూమిని దానంగా పేరిచర్ల సావిత్రమ్మ (భార్య) జ్ఞాపకార్థం అందజేయడం స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నా రు. గ్రామాల ప్రగతిలో దాతలు ముందుకు రావాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో వైద్య సేవలు అందుబాటులోకి రానున్న అన్నారు. గుమ్మలూరు పరిసర గ్రామాల ప్రజల్లో ఆసుపత్రి ఏర్పాటు శుభ పరిణామం అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ సుమంగళి, ఎంపీడీవో బిఎస్ఎల్ మంగాకుమారి, వీఆర్వో ఎస్.వి.ఆర్. ఎస్.ఎస్.ఎం. కుమార్ మాజీ సర్పంచి టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు దుర్గారావు, పెనుమదం సొసైటీ మాజీ అధ్యక్షుడు టిడిపి సీనియర్ నాయకుడు డి సూర్యప్రసాద్, పెనుమదం సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యుడు ఇతని సూర్యనారాయణ, బీసీ యూత్ అధ్యక్షుడు యామకుమార్, బిజెపి నాయకులు పెద్దిరాజు, కూటమి నాయకులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## 2.5 కిలోల గంజాయి స్వాధీనం

- ఇద్దరు వ్యక్తుల అరెస్ట్
- 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్




**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆముదాలవలస ఎస్సై సనపల సన్యాసి నాయుడు కు అందిన కచ్చితమైన సమాచారం మేరకు సి. ఐ ఎన్ బాలరాజు తో కలిసి నిర్వహించిన తనిఖీల్లో 2.5 కిలోల గంజాయి పట్టుబడింది. కొత్త రోడ్డు సమీపంలోని నాగావళి బ్రిడ్జి కింద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు.తనిఖీల్లో అలికాన నవీన్ కుమార్ వద్ద నుంచి కేజిన్నర గంజాయి, చింతాడ దిలీప్ వద్ద నుంచి కేజీ గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వో సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అరెస్ట్ చేశారు.అనంతరం నిందితులను ఆముదాలవలస జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో నిందితులను అంపోలు జిల్లా జైలుకు తరలించినట్లు సి. ఐ సన్యాసినాయుడు తెలిపారు.గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం: ఎమ్మెల్యే పితాని

**త్వరలో అర్హులందరికీ పింఛన్లు**





**ప్రజా జ్యోతి ( పోడూరు )ఆగస్టు 31:** ప్రజా సమస్యల పరిష్కారమే కూ టమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని,గ్రామాల్లో పారిశుధ్యం రహదారులు విద్యుత్ తదితర సమస్యలు అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం పోడూరు మండలం గుమ్మలూరులో కూటమి రెండేళ్ల పాలనపై ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. త్వరలోనే అర్హులైన వారి అందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో అరాచకం నడిస్తే కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ నడుస్తున్నాయని అన్నారు. కీలకమైన పోలవరం అమరావతి నిర్మాణాలు శర వేగంగా జరుగుతున్నాయని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బలహీనవర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు పెంచడం కూటమి ప్రభుత్వ ఘనత అని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ సుమంగళి, బీసీ చైర్మన్ పి. రామభద్రరాజు, ఎంపీడీవో బిఎస్ఎల్ మంగాకుమారి, మాజీ సర్పంచి టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు దుర్గారావు, టిడిపి, బిజెపి మండల అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు, చింతపల్లి రమేష్ శెట్టి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, పెనుమదం సొసైటీ మాజీ అధ్యక్షుడు టిడిపి సీనియర్ నాయకుడు డి. సూర్యప్రసాద్, పెనుమదం సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యుడు పితాని సూర్యనారాయణ, బీసీ యూత్ అధ్యక్షుడు యామకుమార్, బిజెపి నాయకులు పెద్దిరాజు, మండల వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## సృజనాత్మక ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మార్చుకోవాలి.



**పాలకొల్లు, ప్రజాజ్యోతి. ఆగష్టు 31.** విద్యార్థులు చదువుతో పాటు ,తమ సృజనాత్మక ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మార్చుకుని ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలని పాలకొల్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కె. రత్న మాణిక్యం అన్నారు. స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో వాణిజ్య విభాగం మరియు ఇన్‌స్టిట్యూషనల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రారంభ దశ పారిశ్రామిక వేత్తలకు ఏంజెల్ ఇన్వెస్ట్‌మెంట్, వెంచర్ క్యాపిటల్ అవకాశాలు పై అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఐ ఐ సి ఆధ్వర్యంలో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యం, సామాజిక బాధ్యత, సృజనాత్మకత, పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా హాజరైన తణుకు ప్రభుత్వ కళాశాల కామర్స్ లెక్చరర్ ఐ.వి. నారాయణ, మాట్లాడుతూ, ప్రారంభ దశ స్టార్టప్‌లకు పెట్టుబడి ఎంతో కీలకమని తెలిపారు. ఏంజెల్ ఇన్వెస్టర్స్ వెంచర్ కాపిటలిస్ట్ నుండి లభించే పెట్టుబడి అవకాశాలను వివరించారు. మంచి వ్యాపార ఆలోచనను విజయవంతమైన స్టార్టప్‌గా మార్చేందుకు స్పష్టమైన బిజినెస్ మోడల్ మార్కెట్ అవగాహన, ఆర్థిక ప్రణాళిక, సమర్థవంతమైన టీమ్, ఇన్వెస్టర్ పిచ్ అవసరమని తెలిపారు. విద్యార్థులు ఇంట్రెప్రెనేరియల్ స్కిల్స్ , క్రియేటివిటీ ఇన్నోవేషన్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, వాణిజ్య విభాగం ఇన్‌చార్జ్ టి. కృష్ణ, వివిధ విభాగాలకు చెందిన కోఆర్డినేటర్స్ బూసి వెంకటస్వామి యం. రామకృష్ణ, కోఆర్డినేటర్ జి. సుమలత, కే. శామ్యూల్, అధ్యాపకులు డా. వి.వి. విజయలక్ష్మి, బి. ఆశాజ్యోతి, డి. మన్మధరావు, కె. స్వర్ణలత, పి. శ్రీనివాస్, ఎం. దివ్య, జ్యోత్స్న శ్రీ, హెప్సిరాణి, యం. శిరీష, వేణుమాధురి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ నేతల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి







**ఎటపాక, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలంలో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పరిశీలకులు కర్రి పాపారాయుడు సోమవారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

**రంబాల నాగేశ్వరరావు కుటుంబానికి పరామర్శ**

ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలోని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు రంబాల నాగేశ్వరరావు నివాసానికి ధనలక్ష్మి వెళ్లారు. ఇటీవల మృతి చెందిన నాగేశ్వరరావు తల్లిగారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును ఓదార్చి, మృతికి సంతాపం తెలిపారు.

**గోదావరిలో పడి మృతి చెందిన లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సాయం**

ఎటపాక మండలం గుమ్ము కొత్తగూడెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ వార్డు మెంబర్ ఉయిక లక్ష్మి ఇటీవల గోదావరిలో పడి మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పరిశీలకులు కర్రి పాపారాయుడు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో కూడా పార్టీ తరపున సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

**కురినాల బుజ్జి కుటుంబాన్ని పరామర్శించిన ధనలక్ష్మి**

ఎటపాక గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల బుజ్జి అన్నయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ మూడు కార్యక్రమాల్లో ఎటపాక మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, రాష్ట్ర కార్యదర్శి కురినాల బుజ్జి, జడ్పీటీసీ ఉబ్బ సుష్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, పురుషోత్తపట్నం ఎంపీటీసీ రెడ్డి, చింతూరు జడ్పీటీసీ మురళి, చింతూరు మండల పార్టీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, వైస్ ఎంపీపీ చిన్ని, రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షుడు, దేవీపట్నం మండల ఎంపీపీ మురళి, ఎంపీటీసీ అంజలి, తోట శశికుమార్, ఆకులు దయాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మారాసు నాగేశ్వరావు, నాగరాజు, పిచ్చుకలపాడు మాజీ సర్పంచ్ రాంబాబు, చల్లమణి, స్వరూప, దుద్దుకూరు వెంకటేశ్వరరావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు వినతిపత్రం అందజేసిన అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రజక మరియు నాయకులు**




**నంద్యాల ఆగష్టు 31: ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్‌లోని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే చిరకాల డిమాండ్‌పై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరుతూ అఖిలభారత రజక సంఘం నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని నంద్యాలలోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత రజక సంఘం తరపున నాయకులు మాట్లాడుతూ, దేశంలోని 18 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఇప్పటికే షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఎస్సీ) జాబితాలో ఉన్నారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1985 లోనే దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని క్యాబినెట్‌లో ఆమోదించి కేంద్రానికి పంపారని తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలలో, గవర్నర్ ప్రసంగంలో ఈ అంశాన్ని ప్రస్తావించారని, అలాగే 2024 ఎన్నికల ముందు మంగళగిరి బీసీ డిక్లరేషన్‌లో కూడా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే కేంద్రంతో చర్చించి రజకులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వినతిపత్రంలో తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా రజకుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేసి, అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని మంత్రి ఫరూక్ గారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ధోబి మహాసంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లెల్ల శ్రీరాములు, అఖిలభారత రజక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, నాయకులు నాగరాజు, ఎర్రగుంట్ల హరి, సంజీవరాయుడు, శీను, చలమరాజు, రామచంద్రుడు, గోస్పాడు అధ్యక్షులుమద్దిలేటి, సుమంత్, రమణ, నాగేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కేవీకే బనవాసిని సందర్శించిన నంతపురం రైతులు



**ఎమ్మిగనూరు , ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా పురుగొండ, కల్యాణదుర్గం మండలాలకు చెందిన రైతులు ఎమ్మిగనూరు మండలం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) బనవాసిని సందర్శించారు. ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్‌జిల్లా క్షేత్ర సందర్శనలో భాగంగా రాయలసీమ అగ్రి ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సభ్యులైన రైతులు కేవీకేకు వచ్చారు.ఈ సందర్భంగా కేవీకే కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు పంటల ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటి అవసరమయ్యే ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. పత్తి, మిరప పంటల్లో బెట్ట పరిస్థితులను తట్టుకునేందుకు 19:19:19 లేదా 11:11:11 నీటిలో కరిగే ఎరువులను 5 గ్రాములు/లీటర్ నీటికి, లేదా 2 శాతం యూరియా ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు.అనంతరం రైతులు కేవీకే క్షేత్రాల్లో పత్తి, కంది, సజ్జ, కొర్ర, వేరుశెనగ, ఉల్లి తదితర పంటల సాగు ప్రదర్శనలను పరిశీలించారు. ఆటోమేటిక్ వెదర్ స్టేషన్, కోళ్ల పెంపకం, పశు యూనిట్లను సందర్శించి సాంకేతిక అంశాలపై అవగాహన పొందారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ టి. శ్రీశైలు, డాక్టర్ వై. మౌనిక, డాక్టర్ ఎం.వి. నరసింహారెడ్డి, ఆత్మ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా పల్లెనిద్ర కార్యక్రమం

- పలు అంశాలపై అవగాహన కల్పించిన ఎస్. ఐ రాజేష్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పొందూరు మండలం వి.ఆర్ గూడెం నందివాడ , బొడ్డేపల్లి , పెనుబర్తి ,గోరింట గ్రామాల్లో ఎస్. ఐ రాజేష్ పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు , మహిళల భద్రత , మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులను నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు ఎవరికీ తెలియజేయవద్దని తెలిపారు. అత్యాశకు గురిచేసే ఆన్‌లైన్ ఆఫర్లు, పెట్టుబడుల పేరుతో వచ్చే మోసపూరిత సందేశాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎస్ఐ తెలిపారు.మహిళలు, బాలికలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, వేధింపులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదేవిధంగా మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, గ్రామాల్లో మాదక ద్రవ్యాల విక్రయం లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.

# నేనే కలకడ మండలానికి సుప్రీమ్” అంటూ ఎంపీడీవో దురుసు వ్యవహారం!

**ఎస్సీ సమస్యపై వివరణ కోరిన “మాదిగ దళ పోరాట సమితి” రాష్ట్ర కార్యదర్శికి అవమానకర సమాధానం**

**818/4లో మంజూరైన గోకుల్ షెడ్ 821/4లో నిర్మాణం**

**బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణకు డిమాండ్**

**కలకడ, ఆగస్టు 31 ప్రజా జ్యోతి** కలకడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) భాను ప్రసాద్ తీరుపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన అధికారి ప్రజలతో, సమస్యలను ప్రశ్నించే సంఘాల నాయకులతో దురుసుగా వ్యవహరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగల పోరాట సమితి (ఎండీపీఎస్) రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య ఆరోపించారు. “నేనే మండలానికి సుప్రీమ్” అంటూ తనతో మాట్లాడినట్లు ఆయన పేర్కొనడం కలకడ మండలంలో చర్చనీయాంశంగా మారింది. గోకుల్ షెడ్ నిర్మాణంపై అనుమానాలు కలకడ మండలం గంగాపురం పంచాయతీ పరిధిలో 818/4 సర్వే నంబర్‌లో మంజూరైన గోకుల్ షెడ్‌ను మరో సర్వే నంబర్ 821/4లో నిర్మించారనే ఆరోపణలు ఉన్నాయని ముల్లంగి చంద్రయ్య తెలిపారు. అంతేకాకుండా నిర్మాణానికి సంబంధించిన బిల్లులు కూడా చెల్లించినట్లు సమాచారం ఉందని, ఈ వ్యవహారంలో నిబంధనలు పాటించారా? లేదా? అనే అంశంపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు.మంజూరైన స్థలానికి బదులుగా మరో సర్వే నంబర్‌లో నిర్మాణం చేపట్టడానికి కారణాలేమిటి? సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించారా? నిర్మాణానికి అనుమతులు ఎలా వచ్చాయి? బిల్లులు ఏ ప్రాతిపదికన చెల్లించారు? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని చంద్రయ్య డిమాండ్ చేశారు. ఎంపీడీవోను కలిసేందుకు వెళ్లినా అందుబాటులో లేరు ఈ వ్యవహారంపై వాస్తవాలను తెలుసుకునేందుకు వారం రోజుల క్రితం ఎంపీడీవో భాను ప్రసాద్‌కు ఫోన్ చేసి వివరణ కోరగా, కార్యాలయానికి వచ్చి మాట్లాడాలని సూచించినట్లు చంద్రయ్య తెలిపారు. ఎంపీడీవో సూచన మేరకు తాను వరుసగా రెండు రోజుల పాటు కలకడ ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లినప్పటికీ భాను ప్రసాద్ అందుబాటులో లేకపోవడంతో వెనుదిరగాల్సి వచ్చిందని చెప్పారు. కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకోగా ఎంపీడీవో ఇటీవల మధ్యాహ్నం మూడు గంటలకే కార్యాలయం నుంచి వెళ్లిపోతున్నారని సిబ్బంది చెప్పినట్లు చంద్రయ్య పేర్కొన్నారు. ఫోన్‌లో ప్రశ్నించడంతో దురుసుగా మాట్లాడారని ఆరోపణ ఈ నేపథ్యంలో సోమవారం ఎంపీడీవో భాను ప్రసాద్‌కు ఫోన్ చేసి, “మీరు కార్యాలయానికి రమ్మంటారు.. తీరా వస్తే కార్యాలయంలో అందుబాటులో ఉండరు. ఎస్సీ సమస్యలపై మీకు చిత్తశుద్ధి లేదా?” అని ప్రశ్నించగా, ఎంపీడీవో ఆగ్రహంతో తనతో దురుసుగా మాట్లాడారని ముల్లంగి చంద్రయ్య ఆరోపించారు. తనపై ఒత్తిడి తీసుకురావడానికి, భయపెట్టే విధంగా “నువ్వు ఎవరికి చెప్పుకుంటావు? మహా అయితే జిల్లా కలెక్టర్‌కు, లేకపోతే జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేస్తావు. చెప్పుకో.. భయపడేది లేదు. నేనే మండలానికి సుప్రీమ్” అంటూ మాట్లాడినట్లు చంద్రయ్య ఆరోపించారు.ప్రజలకు జవాబుదారీగా అధికారులు పనిచేయాలి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమస్యలపై వివరణ కోరిన వ్యక్తితో ఒక బాధ్యతాయుతమైన అధికారి ఈ విధంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ముల్లంగి చంద్రయ్య ప్రశ్నించారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు సంబంధించిన సమస్యలపై ప్రశ్నించినప్పుడు అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా, రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అధికారం ఉందనే కారణంతో ప్రజలను, ప్రజా సంఘాల ప్రతినిధులను చిన్నచూపు చూడటం లేదా ప్రశ్నించే వారిని భయపెట్టే విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. గోకుల్ షెడ్‌పై సమగ్ర విచారణకు డిమాండ్ గంగాపురం పంచాయతీలో గోకుల్ షెడ్ నిర్మాణానికి సంబంధించి మంజూరు చేసిన సర్వే నంబర్, వాస్తవంగా నిర్మించిన సర్వే నంబర్, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, అంచనాలు, పనుల కొలతలు, బిల్లుల చెల్లింపులు తదితర అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని చంద్రయ్య డిమాండ్ చేశారు.అవసరమైతే సంబంధిత రికార్డులను పరిశీలించి, స్థలాన్ని అధికారులు స్వయంగా తనిఖీ చేసి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీడీవో తీరుపైనా విచారణ జరపాలి తనతో ఎంపీడీవో భాను ప్రసాద్ మాట్లాడిన తీరుపై కూడా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని ముల్లంగి చంద్రయ్య కోరారు. ప్రజా



సమస్యలపై ప్రశ్నించిన వారిని బెదిరించే ధోరణి ప్రభుత్వ పరిపాలనా విధానాలకు విరుద్ధమని అన్నారు.ఎంపీడీవో కార్యాలయానికి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వస్తారని, అలాంటి ప్రజలకు అధికారి అందుబాటులో ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలు సంబంధిత అధికారిని కలుసుకోలేని పరిస్థితి ఎందుకు ఏర్పడిందో కూడా ఉన్నతాధికారులు పరిశీలించాలని కోరారు.ఆందోళనకు సిద్ధంకలకడ మండలంలో ఎస్సీ వర్గాలకు సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేయడం, అధికార దుర్వినియోగానికి పాల్పడటం, ప్రజలతో దురుసుగా ప్రవర్తించడం కొనసాగితే ఇకపై మౌనంగా ఉండబోమని మాదిగల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య హెచ్చరించారు.సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు అవసరమైతే కలకడ ఎంపీడీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన స్పష్టం చేశారు. గోకుల్ షెడ్ నిర్మాణం, సర్వే నంబర్ మార్పు, బిల్లుల చెల్లింపులు, ఎంపీడీవో వ్యవహారశైలిపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# వైసీపీలో ‘సజ్జల-బొత్స’ కల్లోలం!

**గుంటూరు :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై బాంబు వేశారు విజయసాయిరెడ్డి. తనను నమ్మకద్రోహి అంటూ విమర్శిం చడానికి తట్టుకోలేక 2 పేజీల బహిరంగ లేఖను విడుదల చేశారు. ప్రధానంగా సజ్జల రామకృష్ణారెడ్డిని టార్గెట్ చేసుకు న్నారు. ఆయనకంటే ఇంకా నమ్మకద్రోహి ఎవరు ఉంటారు అంటూ.. పార్టీలో తనకు జరిగిన అన్యాయాన్ని, అవమానాలను ఏకరువు పెడుతూ తన ఆవేదనను బయటపెట్టారు. అయితే మధ్యలో ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి అంటూ పరోక్షంగా బొత్స సత్యనారాయణ ప్రస్తావన తీసుకొచ్చారు. త్వరలో పార్టీ మారబోతున్న ఓ మాజీ మంత్రి అంటూ అభివర్ణించారు. బొత్సతో కలిసి సజ్జల రామకృష్ణారెడ్డి తనపై కుట్ర చేసి.. ఉత్తరాంధ్ర సమన్వయకర్త పదవి నుంచి తొలగించారని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు రెండు విషయాల్లో క్లారిటీ ఇచ్చారు విజయసాయిరెడ్డి. సజ్జల రామకృష్ణారెడ్డి టిడిపి కోవర్టుగా పనిచేస్తున్నారని ఒకవైపు.. బొత్స సత్యనారాయణ పార్టీ మారబోతున్నారు అని క్లారిటీ ఇచ్చారు. ఈ రెండు అంశాలు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన నింపుతున్నాయి.విజయసాయిరెడ్డి లాజిక్ తో కొట్టారు. నమ్మకద్రోహి అయి ఉంటే నాడు కాంగ్రెస్ పార్టీతో రాజీ పడే వాడినని.. జగన్మోహన్ రెడ్డితో కేసులు పడేవాడిని కాదు అంటూ.. పార్టీ ఏర్పాటుకు ముందు నుంచే తాను జగన్మోహన్ రెడ్డికి నమ్మిన బంటు అని చెప్పే ప్రయత్నం చేశారు. మరోవైపు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి పై ఒక్క ఛార్జ్ షీట్ దాఖలు కాని విషయాన్ని ప్రస్తావించి.. టిడిపి తో కుమ్మక్కు అయ్యారని చెప్పేందుకు ఇంతకంటే మంచి ఉదాహరణ ఏముంటుందని చెప్పే ప్రయత్నం చేశారు. దానిపై కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆలోచన మొదలైంది. సజ్జల రామకృష్ణారెడ్డి తీరు వల్ల పార్టీకి డ్యామేజ్ జరుగుతుందనే క్యాడర్ అభిప్రాయానికి మరింత బలం చేకూరింది.మరోవైపు బొత్స సత్యనారాయణ పార్టీ మారే అవకాశం ఉన్నట్లు ఇటీవల ప్రచారం నడిచింది. కుటుంబ అవసరాల రీత్యా ఆయన జనసేనలో చేరుతారన్న టాక్ కూడా ఉంది. కానీ ఇంతవరకు ఆ ప్రచారాన్ని ఖండించలేదు బొత్స. ఇప్పుడు విజయసాయిరెడ్డి ఆ ప్రస్తావన తీసుకొచ్చేసరికి ప్రాథమికంగా ఏదో జరిగిందన్న అనుమానం ఉంది. అయితే బొత్స కు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రాధాన్యత దృష్ట్యా ఆయన పార్టీకి గుడ్ బై చెప్పారని మెజారిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డాయి. ఉత్త ప్రచారం అని తేల్చేసాయి. కానీ ఇప్పుడు విజయసాయిరెడ్డి బొత్స విషయంలో బాంబు పేల్చారు. ఆయన పార్టీ మారబోతున్నట్లు ప్రస్తావన తీసుకొచ్చారు. ఒకవైపు సజ్జల టిడిపి కోవర్టుగా పనిచేస్తున్నారని ఒకవైపు.. బొత్స పార్టీ మారబోతున్నారన్న విషయం ఒక వైపు.. వైసీపీలో కల్లోలం



రేపుతోంది.

**సజ్జల నన్ను కొట్టాడు**

సోనియా గాంధీని ఎదిరించి పార్టీ పెట్టిన తర్వాత.. వైయస్ జగన్మోహన్ రెడ్డికి అన్ని తనై నడిపించారు విజయసాయిరెడ్డి. జగన్ కంపెనీలలోకి ప్రవహించిన పెట్టుబడులు.. ఆయన స్థాపించిన సంస్థలు.. సంపాదించిన ఆస్తులు.. వీటన్నిటిని పర్యవేక్షించారు విజయసాయిరెడ్డి. అప్పట్లో కేంద్ర దర్యాప్తు సంస్థలు కేసులు పెట్టినప్పుడు.. కేంద్ర దర్యాప్తు సంస్థలకు దొరకకుండా జగన్ స్థాపించిన కంపెనీల వ్యవహారాలను.. లోగోట్టును బయటపడకుండా చూశారు విజయసాయిరెడ్డి. 2019 ఎన్నికల్లో జగన్ గెలవడంలో షర్మిల ఎంతైతే పాత్ర పోషించారు.. అంతకుమించిన స్థాయి పాత్రను విజయసాయిరెడ్డి పోషించారు. నాడు రాజ్యసభ సభ్యుడిగా విజయ సాయి రెడ్డి ఉండేవారు. ఎప్పుడైతే సజ్జల రామకృష్ణారెడ్డి జగన్ కోటరీలో చేరిపోయారో అప్పుడే పరిస్థితి మారిపోయింది. విజయసాయి రెడ్డి ప్రభ మసకబారడం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలోనే విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి చేతిలో భౌతిక దాడికి గురయ్యారు. ఆ సమయంలో జగన్ పక్కనే ఉన్నప్పటికీ కనీసం మాట కూడా మాట్లాడలేదు. దీనికి తోడు అన్ని బాధ్యతల నుంచి విజయసాయిరెడ్డిని తప్పించారు. దీంతో తట్టుకోలేక విజయసాయిరెడ్డి బయటికి వచ్చేసారు. పార్టీ ద్వారా సంక్రమించిన రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు.పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత విజయసాయిరెడ్డి అసలు విషయాలను బయటపెడుతున్నారు.. మద్యం కుంభకోణం.. ఇతర అక్రమాలను ఆయన మీడియా ముందు ఉంచుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా విజయసాయిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. నాడు పార్టీలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులను.. అవమానాలను ఆయన బయటపెట్టారు. 2022లో వైసీపీ ప్లీనరీలో అందరి ముందు విజయసాయి రెడ్డి పై సజ్జల రామకృష్ణారెడ్డి భౌతిక దాడి చేశారు. నాడు జగన్ ప్రత్యేక పాత్రకే పరిమితమయ్యారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. అన్ని బాధ్యతల నుంచి విజయసాయిరెడ్డిని జగన్ తప్పించారు. అంతేకాదు నాటి సజ్జల కేవలం ఎమ్మెల్యేలు ఎంపీలకు మాత్రమే కాకుండా మంత్రులకు కూడా జగన్ అపాయింట్మెంట్ లభించకుండా చేశారట. అందువల్లే వైసీపీ ఓడిపోయిందట. ఇప్పుడు టిడిపి కూటమితో సజ్జల రాజీ పడ్డారట. అందువల్లే నమోదైన కేసులలో ఆయన పేరు మీద చార్జిషీట్ ఏర్పాటు చేయలేదట. అంతేకాదు సజ్జల వల్ల జగన్ తన కుటుంబానికి దూరమయ్యారట. ఒకవేళ 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటమి ఎదురైతే అది ముమ్మాటికి సజ్జల వల్లేనని విజయసాయి రెడ్డి ఆరోపించారు. మొత్తానికి విజయసాయిరెడ్డి మరోసారి వైసీపీలో ఉన్న అసలు వ్యవహారాలను బయట పెట్టడంతో.. ఇప్పుడు ఆ పార్టీ నేతలకు మాట్లాడే అవకాశం లేకుండా పోతుంది. సరిగా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వైసీపీలో జరుగుతున్న వ్యవహారాలను విజయసాయిరెడ్డి బయట పెట్టడంతో.. ఆ పార్టీకి ఉక్కపోత ఎదురవుతోంది.

## వైద్య ఆరోగ్య శాఖలో మోగిన సమ్మె సైరన్!

**కాంట్రాక్ట్ వైద్య సిబ్బంది షట్‌డౌన్ రిపోర్టింగ్‌కు సిద్ధం**

**కూటూరు పీహెచ్‌సీ వైద్యాధికారికి సమ్మె నోటీసు**



**కూనవరం: ఆగస్టు 30. ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్టులు, పారామెడికల్ సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టారు. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 1, 2026 వరకు షట్‌డౌన్ రిపోర్టింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో కూనవరం మండలం కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి కాంట్రాక్ట్ వైద్య సిబ్బంది ఎస్. దారమ్మ, సీహెచ్. జాన్సీ, ఆర్. సీత, ఎస్. బజార్, కే. రాము, పి. అరుణ, పి. లలిత, కే. అర్జున తదితరులు సమ్మె నోటీసు అందజేశారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని సిబ్బంది డిమాండ్ చేశారు. సమ్మె నేపథ్యంలో వైద్య సేవలపై ఎలాంటి ప్రభావం పడుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

## ఆక్రమణ గురైన స్మశానాన్ని ఆక్రమించిన వారిపై చర్య లు తీసుకోవాలి

**గ్రామ ప్రజలు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత**




**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 31 ప్రజా జ్యోతి** లక్కిరెడ్డిపల్లి మండలంలోని పందిళ్లపల్లె గ్రామం కస్పాలు స్మశానాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఈరోజు తహసిల్దార్ క్రాంతికుమార్ కి గ్రీవెన్స్ డే లో వినతిపత్రం అందించారు .ఆక్రమణ గురైన గవర్నమెంట్ ల్యాండ్ 159 సర్వేనెంబర్ గత ఏడాది రెవెన్యూ డిపార్ట్మెంట్ వాళ్లు సర్వే చేసి పలానా భూమికి హద్దులు చూపించిన కూడా బడా నాయకుడు నన్ను ఎవరు ఏం చేస్తారని నిర్లక్ష్యంగా వాదిస్తున్నాడని గ్రామస్తుల ఆరోపించారు.గ్రామంలో స్మశానం అనుకున్నటువంటి స్థలంలో దర్జాగా షెడ్డు వేసుకుంటూ దర్జాగా బోర్ కూడా వేసుకొని నన్ను ఎవరు ఏం చేస్తారు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని బెదిరిస్తుందని వారు తాసిల్దార్ గారికి తెలియజేశారు.గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా వచ్చి తాసిల్దార్ గారికి అర్జీ ఇచ్చి మా స్మశానని కాపాడండి న్యాయం చేయమని కోరారు. అర్జీ ఇచ్చిన గ్రామస్తులకు న్యాయం చేయాలని స్మశానని ఆక్రమణ గురి కాకుండా చూడాలని తెలుగు యువత అధ్యక్షులు పకీరయ్య తహసిల్దార్ కు విషయం వివరించారు.

## నకిలీ ప్రారంభోత్సవాలు వైఎస్సార్సీపీకే సొంతం

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు “కాజేయడానికి” ప్రయత్నిస్తున్నారని జగన్ ‘ఎక్స్’ వేదికగా ఆరోపించడంతో ఈ రాజకీయ వివాదం ముదిరింది. 1996లో చంద్రబాబు కేవలం శంకుస్థాపన మాత్రమే చేశారని, కానీ దీని వెనుక ఉన్న అసలు దార్శనికత వైఎస్ రాజశేఖర రెడ్డిదేనని, అలాగే కీలకమైన జంట సొరంగ మార్గాల నిర్మాణం వైఎస్సార్సీపీ హయాంలోనే పూర్తయిందని జగన్ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన ట్రయల్ రన్, సంబరాలను ఆయన కేవలం “ప్రచార ఆర్భాటాలు”గా కొట్టిపారేశారు.

నారా లోకేశ్ ఎదురుదాడి

జగన్ ఆరోపణలకు ‘ఎక్స్’ వేదికగా నేరుగా స్పందించిన నారా లోకేశ్, మాజీ ముఖ్యమంత్రి తన హయాంలో “నకిలీ ప్రారంభోత్సవం” చేశారని ఎండగట్టారు. “నీళ్లు లేని ప్రారంభోత్సవం”పై ఎద్దేవా చేశారు. 2024 నాటి దృశ్యాలను నిశితంగా గమనించాలని ప్రజలను లోకేశ్ కోరారు. “2024లో జగన్ చరిత్ర సృష్టించారు. నీళ్లు లేని సాగునీటి ప్రాజెక్టును ప్రారంభించారు. ఒక నకిలీ ప్రారంభోత్సవం – ఇది కేవలం వైఎస్సార్సీపీకే సాధ్యం”. తన స్పందనతో పాటు కొన్ని హ్యాష్‌ట్యాగ్‌లను కూడా పోస్టు కింద జత చేశారు. అందులో ‘ఫేక్ జగన్’, ‘డ్రీమ్ వెలిగొండ ప్రాజెక్ట్’ వంటివి ఉన్నాయి. ఇవి ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో ట్రెండింగ్‌గా మారాయి.

30 ఏళ్ల కల సాకారం

దశాబ్దాల నిరీక్షణ తర్వాత టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హయాంలో వెలిగొండ సొరంగం గుండా కృష్ణా జలాలు మొదటిసారిగా ప్రవహించాయని లోకేశ్? నొక్కి చెప్పారు. కరువు పీడిత ప్రాంతానికి ఇది చారిత్రాత్మక జీవనాడి అని ఆయన అభివర్ణించారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం అనేది కేవలం రాజకీయ అంశం మాత్రమే కాదని, ప్రస్తుత ప్రభుత్వ దృఢమైన విధానమని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీలో స్థానిక ఎన్నికలు.. చంద్రబాబు బాటలో జగన్!

**కడప :** వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేశారు. ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అటువంటి చోట నియోజకవర్గ ఇన్చార్జి లకు టికెట్లు ఇవ్వనని తేల్చి చెప్పారు. కానీ ఈ ప్రకటన వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అర్థం అవుతోంది. కచ్చితంగా ఈ ప్రకటనతో తెలుగుదేశం కూటమి ముందుగానే పావులు కదుపుతుంది. ముందుగా పులివెందుల నియోజకవర్గం పైనే ఫోకస్ పెడుతుంది. గత ఏడాది పులివెందుల జడ్పిటిసి స్థానం ఏ విధంగా పట్టుబట్టి గెలిచిందో.. కచ్చితంగా పులివెందుల మునిసిపాలిటీని సైతం అలాగే కైవసం చేసుకుంటుంది. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో ఒకరు మున్సిపల్ అభ్యర్థిగా వైసీపీ తరఫున బరిలో నిలుస్తారు. కానీ ఆ పార్టీకి కౌన్సిలర్ల అభ్యర్థులు మాత్రం దొరకరు. అంతలా ఉంటుంది టిడిపి వేట అక్కడ. ఇప్పటికే టిడిపి బృందం ఒకటి పులివెందులలో వాలిపోయింది. వారు వార్డుల్లో ఏకగ్రీవాలకు అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయిపులివెందులలో ఏకగ్రీవాలు జరిగితే మాత్రం జగన్మోహన్ రెడ్డి నుంచి మరో ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఏకపక్షంగా గెలిచి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్థానం దక్కకపోతే మాత్రం జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా డిఫెన్స్ లో పడతారు. అయితే కీలక కూటమి నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో చాలా మున్సిపాలిటీలు ఏకగ్రీవాలు జరుగుతాయి. అది జగన్మోహన్ రెడ్డికి కూడా తెలుసు. ఒకవేళ ఏకగ్రీవాలు జరిగి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఓటమి ఎదురైతే.. జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తారు.

# ఏపీలో జర్నలిస్టులకు ప్రమాద బీమా పునరుద్ధరణ

**ప్రమాదంలో మృతి చెందితే కుటుంబానికి రూ.10 లక్షలు**

**మంత్రి పార్థసారథికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జర్నలిస్టులు**


**నంద్యాల ఆగస్టు:31=ప్రజాజ్యోతి** రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా పాలసీని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆర్థిక శాఖ అనుమతి కూడా లభించిందని, పాలసీ త్వరలోనే అమల్లోకి రానుందని మంత్రి వెల్లడించారు. ఇటీవల భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా విశాఖ జర్నలిస్టు ఫోరం ప్రెస్‌క్లబ్‌కు విచ్చేసిన మంత్రి కొలుసు పార్థసారథిని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై మంత్రితో చర్చించారు. ఇందుకు సంబంధించి మంత్రికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు..ముఖ్యంగా ప్రమాద బీమా పాలసీ పునరుద్ధరణతో పాటు జర్నలిస్టులకు నివాస స్థలాల కేటాయింపు అంశాలను ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి పార్థసారథి తాజాగా మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితమే జర్నలిస్టుల ప్రమాద బీమా పాలసీ పునరుద్ధరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఆర్థిక శాఖ నుంచి కూడా అనుమతి లభించిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 వేల మంది అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఈ పథకం ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.లి ప్రమాద బీమా పాలసీ పరిధిలో ఉన్న జర్నలిస్టు ప్రమాదవశాత్తూ మృతి చెందితే, ఆయన కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక పరిహారం అందుతుందని మంత్రి వివరించారు. జర్నలిస్టులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గతంలో జర్నలిస్టుల ప్రమాద బీమా పాలసీని అప్పటి ప్రభుత్వము పట్టించుకోకపోవడంతో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి గుర్తు చేశారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు నివాస స్థలాలు మంజూరు చేసేందుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.



**జర్నలిస్టులకు ఎంతో ఉపయోగకరం**

జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాద బీమా పాలసీని పునరుద్ధరించేందుకు చొరవ చూపిన మంత్రి కొలుసు పార్థసారథికి గంట్ల శ్రీనుబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పాలసీ జర్నలిస్టులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారులి గతంలో విశాఖకు చెందిన ప్రజాశక్తి రిపోర్టర్ వల్లీ ఎలమంచిలి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సమయంలో, ఆయన కుటుంబానికి ప్రమాద బీమా పరిహారం అందేలా తాము కృషి చేశామని గంట్ల శ్రీనుబాబు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా పాలసీలు కొంతవరకు భరోసా కల్పిస్తాయని అన్నారు. జర్నలిస్టులందరూ ఈ పాలసీని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ గారికి లేఖ రాసిన రాచర్ల శివప్రసాద్



**ఆగస్టు 31 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** అనంతపురము నగరము, రామనగర్ రైల్వే అండర్ పాస్ క్రింద ఉన్న సిమెంట్ రోడ్డు గుంతలు పది చాలా కాలమయిన ది మొన్న వచ్చిన వర్షానికి అక్కడ మురుగునీరు మదుగులా ఎప్పటి లాగే ఏర్పడినది. ఆ టైమ్ లో రామన గర్ లోని సల్కో, విద్యార్థులందరు ఆ అందరి పాస్ క్రింది వెళ్ళనారు. అక్కడ మడుగులో గుంతలు ఉన్నాయని తెలియు, చాలా మంది పిల్లలు, పుస్తకాల బ్యాగులు, సైకిల్ లతో పాటు పది పోయినారు. ఈ విషయము గురించి వివిధ రకాల సోషల్ మీడియాలోలలో వైరల్ అయినది. కావున తమరు వెంటనే స్పందించి, ఆ గుంతలు అక్కడ కాలువలోని పూడికను కార్మికులు తీసే విధముగా, ఈ వర్షాకాలంలో వైగా ఏర్పాటు చేయవలెన ని కోరడమైనది అని రాచర్ల శివప్రసాద్ పత్రిక విలేకరులకు తెలియజేశారు.

## బుట్టాయిగూడెం శివాలయంలో ఘనంగా అన్నదానం

**పవిత్ర సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**అన్నప్రసాద వితరణకు సహకరించిన సంకా భాస్కర్‌రావు--సుశీల దంపతులు**



బుట్టాయిగూడెం శివాలయంలో అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న దాతలు సంకా భాస్కర్‌రావు-సుశీల దంపతులు.

**ఎటపాక, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** పవిత్ర సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శ్రీ శివాలయం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు గొట్టుపుల్ల కృష్ణమాచార్యులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన సంకా భాస్కర్‌రావు--సుశీల దంపతులు అన్నప్రసాద వితరణకు సహకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులు, దాతల సహకారంతో ప్రతి సోమవారం ఆలయంలో నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆధ్యాత్మిక సేవాభావంతో అన్నదానానికి ముందుకు వచ్చిన సంకా భాస్కర్‌రావు--సుశీల దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు స్థానిక గ్రామస్తులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సోమవారం కావడంతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## గృహ ప్రవేశాని ఆజరైన కాటసాని రామిరెడ్డి



**నంద్యాల పాణ్యం:ఆగస్టు=31 ప్రజాజ్యోతి** పాణ్యం మండలం కొత్తూరు సుబ్బరాయుడు స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకుడు కంపమల్ల నాగపుల్లయ్య శర్మ నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమం మరియు అఖిలభారత బ్రాహ్మణ నిత్యాన్నదాన ,వసతి గృహ సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

## దేశంలో ఉన్న సంచార జాతులందరికీ సందర్భంగా 75 వ విముక్తి దినోత్సవం శు భాకాంక్షలు



**ఆగస్టు 31 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-**నిన్న అనంతపురం నగరంలో లలిత కళా పరిషత్ నుండి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ ఎదురుగా ఉన్న మైదానం వరకు జరిగిన సంచార జాతుల 75వ విముక్తి ది నోత్సవ మహాసభ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పూసల హనుమం తు గారు పూసల కాలనీ మరియు పూసల నాయకులు పూ సల సభ్యులు తరపున సంచార జాతుల మహాసభలో పాల్గొ నడం జరిగింది 1947 ఆగస్టు 15న దేశమంతా వెలుగులను ఆహ్వానిస్తున్న వేళ, కొన్ని కోట్ల మంది సంచార జాతుల జీవితాల్లో మాత్రం చీకట్లు అలాగే ఉండిపోయాయి 1952 ఆగస్టు 31 నిజమైన స్వాతంత్ర్యం స్వతంత్ర భారతదేశంలో అయ్యంగార్ కమిటీ సిఫార్సుల మేరకు, భారత ప్రభుత్వం 1952 ఆగస్టు 31న ఈ క్రూరమైన చట్టాన్ని పూర్తిగా రద్దు చేసింది. దీనివల్ల దాదాపు 200కు పైగా సంచార తెగలకు నల్ల చట్టం సంకెళ్ల నుండి విముక్తి లభించింది ఈ రోజు పూసల కాలనీ వాసుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మరియు మీ అర్జీలపై తగిన స్పందన లేదు ఈరోజు సంచార జాతుల దినోత్సవం తరపున గౌరవనీయులైన అనం తపురం జిల్లా కలెక్టర్ గారికి, మరియు బుక్కరాయసముద్రం మండల తాసిల్దార్ గారికి, ప్రజాప్రతినిధులకు, ధికారులకు. విషయం బుక్కరాయసముద్రం మండలం, పూసల కాలనీలో ని మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించవలసిందిగా పూసల కాలనీ వాసులు విన్నపం మేం సంచార జాతుల్లో సంబంధించిన వాళ్ళు పూసల కులస్తులు అయ్యా/అమ్మ మేము బుక్కరాయసముద్రం మండలంలోని పూసల కాలనీ నివాసితులం (పూసల కులస్థులం). మా కాలనీలో గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న తీవ్రమైన మౌలిక వసతుల సమస్యలను మీ దృష్టికి తీసుకురావడానికి ఈ వినతిపత్రాన్ని సమర్పిస్తున్నాము ప్రస్తుతం మా కాలనీలో ఈ క్రింది సమస్యల వల్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు మరియు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇట్లు పూసల కాలనీవాసులు పూసల సంఘానికి జిల్లా అధ్యక్షుడు పూసల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు కారుణ్య ట్రస్ట్ 50వేలు ఆర్థిక సాయం



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 31.** పేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలుస్తున్న కారుణ్య ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరరావు ఇద్దరు అనారోగ్య, ప్రమాద బాధితులకు ట్రస్ట్ తరఫున చెరో రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం వేమవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఇసుకగురువు గ్రామానికి చెందిన గుబ్బల శ్రీనివాసరావు లివర్ సమస్యతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు ఆర్థిక స్థోమత లేకపోవటంతో ఉండటంతో వైద్య ఖర్చులు భరించడం ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని గ్రామ పెద్దలు కారుణ్య ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరావు దృష్టికి తీసుకెళ్లటంతో అయన స్పందించారు. గుబ్బల శ్రీనివాసరావుకు తక్షణ వైద్య సహాయం కింద రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా ఇటీవల రావులపాలెం సమీపంలో ఎదురెదురుగా వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తూర్పుగోదావరి జిల్లా శివకోడు గ్రామానికి చెందిన చిట్టూరి చిన్న నాగేంద్ర కుమార్ కు వైద్య ఖర్చుల కు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు.అనారోగ్యం, ప్రమాదాలతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న కారుణ్య ట్రస్ట్ అధినేత తుంగనాగేశ్వరావును లబ్దిదారుల కుటుంబ సభ్యులు గ్రామస్తులు, అభినందించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల త్రిమూర్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పేదల పింఛన్ల కోసం బీజేపీ వినతి జనతా వారధిలో ప్రజా సమస్యలకు పరిష్కారం కోరిన నేతలు





**నంద్యాల:ఆగస్టు=31 ప్రజాజ్యోతి** ప్రజా సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే లక్ష్యంగా బీజేపీ ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు గారి ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్ గారి సూచనలతో బీజేపీ సంజామల మండల అధ్యక్షులు చింతమాను చిన్న పెద్దన్న గారి ఆధ్వర్యంలో ఎంపీడీవోను కలిసి ప్రజా సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.గత వారం ఆర్. లింగందిన్నె గ్రామంలో పర్యటించిన సందర్భంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. 70 ఏళ్ల నిరుపేద మహిళకు పెన్షన్ అందడం లేదని, వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.అలాగే వెన్నెముక సమస్యతో మంచానికే పరిమితమైన మరో మహిళకు ప్రస్తుతం వికలాంగుల పింఛన్ మాత్రమే అందుతోందని, ఆమె పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అందుతున్న ?6,000 పింఛన్‌ను ?15,000కు పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు.పేదలు, వృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జగదేశ్వరయ్య, ఎగ్గోని మహేష్ గుర్రప్ప రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరైనా కనిపించ కుండా పోతే తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

**: పోలీసులకు**

**సుప్రీంకోర్టు హెచ్చరిక**



**నంద్యాల:ఆగస్టు=31 ప్రజాజ్యోతి** ఏ వ్యక్తి అయినా కనిపించకుండా పోయినట్లు సమాచారం అందిన వెంటనే వయస్సు, లింగ భేదం లేకుండా తప్పనిసరిగా ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నమోదు చేయాలని సుప్రీంకోర్టు రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను స్పష్టంగా ఆదేశించింది. గతంలో తామిచ్చిన ఉత్తర్వుల్లోని 'వ్యక్తి' అనే పదానికి కేవలం పిల్లలు మాత్రమే పరిమితం కాదని, పెద్దలు కూడా అందులోకి వస్తారని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులను తు.చ. తప్పకుండా అమలు చేయని రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది.జస్టిస్ అహ్సనుద్దీన్ అమనుల్లా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మానవ అక్రమ రవాణా నిరోధం, కానరాకుండా పోయిన వారి ఆచూకీకి సంబంధించిన కేసును సమీక్షిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో మే 22న ఇచ్చిన ఆదేశాల్లో వ్యక్తులు కనిపించకుండా పోతే తక్షణమే కేసు నమోదు చేయాలని పేర్కొనగా, కొన్ని రాష్ట్రాలు 'వ్యక్తి' అంటే కేవలం పిల్లలు మాత్రమేనని భావిస్తూ బాధ్యత నుంచి తప్పుకోవడాన్ని ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టింది. రాష్ట్రాలు లేవనెత్తిన ఈ అంశం దుర్బుద్ధితో కూడుకున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. సమాచారం అందిన వెంటనే ప్రాథమిక విచారణ పేరుతో కాలయాపన చేయకుండా లేదా బాధితుల కుటుంబ సభ్యులే వెతుక్కోవాలని వదిలేయకుండా, పోలీసు యంత్రాంగం వెంటనే రంగంలోకి దిగాలని న్యాయస్థానం ఆదేశించింది. వ్యక్తి కానరాకుండా పోయిన ప్రారంభ సమయమే 'గోల్డెన్ అవర్స్' అని, ఆ సమయంలోనే సురక్షితంగా ఆచూకీ కనుగొనే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొంది. ఈ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమై, ఇప్పటివరకు అఫిడవిట్ దాఖలు చేయని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, డీజీపీలకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేయాలని ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అక్టోబరు 5న జరిగే తదుపరి విచారణకు వీరంతా వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. అలాగే దేశవ్యాప్తంగా అక్రమ రవాణా నిరోధక విభాగాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని మరియు కనిపించకుండా పోయిన వారి పోర్టల్లను అనుసంధానించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 98 ఫిర్యాదులు

**ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించరాదని అధికారులకు ఆదేశాలు**

**చట్ట పరిదిలో న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా?**

**జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్**




**నంద్యాల:ఆగస్టు=31ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 31-08-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపియస్ ఫిర్యాదిదారుల నుంచి 98 ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు

## పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ సోమవారం పదవి విరమణ చేస్తున్న డిప్యూటీ ఇంజనీర్ రవి ప్రకాష్ నాయుడు కి గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి శాలువా, పూలదం డలతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ నాయుడు సేవలను అభినందిస్తూ, పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనం దంగా, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాల తో జీవిం చాలని ఆకాంక్షిస్తూ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి అధికారులు, సిబ్బంది, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నక్కలగండిలో పౌర హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 31 (ప్రజాజ్యోతి)** పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నక్కలగండి గ్రామంలో బద్వేల్ మండల రెవెన్యూ అధికారి (తహసిల్దార్) మరియు పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ పౌర హక్కులు, సమానత్వం మరియు వివక్ష నివారణ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. చట్టం ముందు అందరూ సమానులేనని, ప్రతి ఒక్కరి హక్కుల పరిరక్షణకు అధికారులు కట్టుబడి ఉంటారని స్పష్టం చేశారు. సమాజంలో శాంతి, సమానత్వం మరియు సోదరభావాలు పెంపొందేలా ప్రతి ఒక్కరూ ఇతరుల హక్కులను గౌరవిస్తూ మెలగాలని సూచించారు. ఎవరైనా పౌర హక్కులకు భంగం కలిగించేలా వివక్షాపూరిత చర్యలకు లేదా అక్రమాలకు పాల్పడితే, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మరియు రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన నర్సును అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

-పి డి ఎస్ యు-



**బుట్టాయగూడెం ఆగష్టు31(ప్రజాజ్యోతి):-** ఆదివాసి బిడ్డపై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నే వినోద్ సోమవారం పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ శంషాబాద్ ఏరియా దగ్గర ప్రైమ్ కేర్ మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ హాస్పటల్లో నర్సుగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి ఉయికే శిరీష హాస్పిటల్లో విధులు ముగించుకుని రూమ్ కి చేరుకున్న ఆదివాసి బిడ్డపై అత్యాచారం చేసి కొట్టి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. గిరిజన యువతి తండ్రి మరణానంతరం తన తల్లి కూలీ పనులు చేసుకుని నర్సింగ్ చదివించిందని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడి తమ కష్టాలను తీర్చాలని, వెనకబడిన గిరిజన కుటుంబ పరిస్థితులను అధిగమించాలని, అందరికీ మంచి వైద్య సేవలు అందించాలని కోరుకున్న తల్లి ఆశలను దుర్మార్గులు ఆవిరి చేశారన్నారు. ఈ ఘటనపై సమగ్ర న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన యువతి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని మహిళ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన పత్రికా ప్రకటన కేంద్రాన్ని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరారు

## ఎస్. కొత్తూరు టెంపుల్ అర్చకులు నారాయణ శర్మగారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



**నంద్యాల :ఆగస్టు=31 ప్రజాజ్యోతి** పాణ్యం మండలం లోని ఎస్. కొత్తూరు టెంపుల్ అర్చకులు నారాయణ శర్మ గారి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నారాయణ శర్మ గారి కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గృహంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డినారాయణ శర్మ గారి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు.

## 125 రోజుల ఉపాధి పనిని సద్వినియోగం చేసుకోవాలి

ఏపీవో పెంచలయ్య



**రామాపురం ఆగస్టు 31 ప్రజా జ్యోతి** ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో మండలంలోని ఉపాధి హామీ కూలీలు 125 రోజుల పనిదినాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో పెంచలయ్య సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీవో పెంచలయ్య మాట్లాడుతూ వి బి జి రాం జీ పథకంలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఉపాధి కూలీలకు పనులు కల్పించడంతో పాటు, కరువు సమయంలో వారికి ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ఉపాధి హామీ పథకం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో పెంచలయ్య కోరారు.

# రైతులతో దద్దరిల్లిన నంద్యాల జిల్లా కలెక్టరేట్

**సాగు, తాగునీరు అందించాలని కోరుతూ నంద్యాలలో వైసీపీ ఆధ్వర్యంలో భారీ "చలో కలెక్టరేట్" ఆందోళన విజయవంతం..**



**నంద్యాల:ఆగస్టు=31** ప్రజాజ్యోతిదమాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నేతృత్వంలో భారీ ప్రదర్శన. శ్రీశైలం జలాశయంలో నీరున్నప్పటికీ రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు విడుదల చేయాలని డిమాండ్. రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతి పత్రం అందజేత; 2 లేదా 3 రోజుల్లో నీరు అందిస్తామని కలెక్టర్ హామీ. వర్షాభావ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందని, ప్రత్యామ్నాయ మార్గాలు చూపడంలేదని ఆరోపణ. నంద్యాలలో ఉద్రిక్తత... రైతు కంటతడి... సాగునీరు అందక బీళ్లువారిన పొలాలు! తాగునీటి కోసం అల్లాడుతున్న జనం! ఈ సమస్యలన్నింటిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాలలో కదం తొక్కింది. సాగునీరు, తాగునీరు అందించాలనే డిమాండ్‌తో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "చలో కలెక్టరేట్" కార్యక్రమం అఖండ స్పందనతో హోరెత్తింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నాయత్వంలో వందలాది మంది రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావడంతో నంద్యాల కలెక్టరేట్ ప్రాంగణం జనసందోహంతో దద్దరిల్లింది. రైతులకు నీరు ఇవ్వాలి... ప్రజలకు తాగునీరు అందించాలి" అంటూ ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, వైసీపీ రాష్ట్ర సీఈసీ మెంబర్ పి పి నాగిరెడ్డి, నంది రైతు సమైక్య అధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, వైసిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ రామలింగారెడ్డి, సాయినాథ్ రెడ్డి, రైతులతో కలిసి చేసిన నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. "శ్రీశైలం ప్రాజెక్ట్‌లో నీరు నిల్వ ఉన్నా మన ప్రాంత రైతులకు సాగునీరు ఇవ్వడానికి ఈ కూటమి ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టడంలేదు? చెరువులు, కుంటలు ఎండిపోయి, పంటలు బీళ్లువారుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ప్రభుత్వ పెద్దలు స్పందించకపోవడంతో, అధికారులే రైతుల కన్నీళ్లను చూసి నీటిని విడుదల చేయాలని కోరుతున్నాం. కలెక్టర్ స్పందించి రెండు, మూడు రోజుల్లో నీరు ఇస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ప్రభుత్వం వైఖరిలో మార్పు రాకపోతే మా పోరాటం మరింత ఉధృతం అవుతుందని శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి హెచ్చరించారు!" ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, వైసిపి నంద్యాల మండల అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిషా, నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు సర్పంచులు నంద్యాల గోస్పాడు మండలాల రైతులు వైసిపి నాయకులు పాల్గొన్నారు అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... వర్షాభావ పరిస్థితుల్లో నీరులేక కరువు తాండవిస్తోందని, అటువంటి పరిస్థితిలో కూటమి ప్రభుత్వంలో ఎటువంటి స్పందన కనిపించలేదని విమర్శించారు. నీటి సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూపడంలేదన్నారు. రైతులతో కలసి కలెక్టరేట్ ముట్టడి చేసి, ధర్నా చేసి, రస్తారోకో చేసి అనేక విధాల నిరసనలు హోరెత్తిస్తేనే రైతుల సమస్యలు పరిష్కారం కావడంలేదని, ప్రభుత్వం కళ్లు తెరిచేలా లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో రైతులకు అన్ని రకాలుగా భరోసాగా నిలిచామన్నారు. శ్రీశైలం ప్రాజెక్టలో నీరు నిల్వ ఉన్నాకూడా మన ప్రాంతంలోని రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టడంలేదో చెప్పాలన్నారు. నీరు లేక చెరువులు, కుంటలు ఎండిపోయామని, పంటలు బీళ్లుబారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాంతంలో నీరు ఉన్నా మనకు ఆ నీటిని విడుదల చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఇందతా ప్రభుత్వం అసమర్థతను తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వంపై, ప్రభుత్వ పెద్దలపై, మంత్రులపై ఎటువంటి నమ్మకం లేదని కేవలం అధికారులు రైతుల కష్టాలను, కన్నీలను చూసి నీటిని విడుదల చేయాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల్లో అధికారులు పంటలు వేయకండని సూచిస్తున్నారని, అయితే రైతులకు ప్రత్యామ్నాయ భరోసా ఇవ్వడం లేదని, పంటల భీమా అమలు చేయడం లేదని, ఆరుతడి పంటలను సాగు చేయాలని అధికారులు చెబుతున్నారని అయితే వాటికి కూడా కనీసం నీరు అందించలేక పోయారన్నారు. సాగునీరు త్రాగు నీరు ఎప్పుడు విడుదల చేస్తారో బహిర్గతంగా చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన సాగునీరు, ప్రజలకు త్రాగు నీరు అందించాలని జిల్లా కలెక్టర్కు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. రెండు లేదా మూడు రోజుల్లో నీరు అందిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతులను ఆదుకొనేందుకు, రైతుల పక్షాన నిలబడతామని, రైతుల గొంతుక అవుతామని తెలిపారు. రైతుల పక్షాన రైతుల కోసం పార్టీలకు అతీతంగా తమ మద్దతు పలుకుతామని స్పష్టంచేశారు. రైతుల కష్టాలను తీర్చేందుకు ఒక రైతు బిడ్డగా జిల్లా కలెక్టర్ స్పందించి నీటిని విడుదల చేస్తుందన్న ఆశతో ఉన్నామన్నారు. ప్రభుత్వం వైఖరిలో మార్పులేకుంటే, ప్రజల సమస్యలు, రైతుల సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాలు ఆగవని, నిరసనలు ఆగవని, మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతులు, యువత, ఉద్యోగులు ప్రతి ఒక్క వర్గం వారు రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని ఇది ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరికి నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు నియంత్రణ జరగాలంటే రైతన్నలు పంటలు పండిచాలని, పంటల సాగుకు నీరు అందించాలని కోరారు. రైతులకు అవసరమైన వాటిని అందించలేని ప్రభుత్వం మద్యం మాత్రం డోర్ డెలివరీ చేస్తున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొన్నదని విమర్శించారు.

# వీరభద్రుడి నామస్మరణతో మార్మోగిన పెద్దహ్యాట





**భక్తిశ్రద్ధలతో నందికోలోత్సవం**

**పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు**

**హొళగుంద, ఆగస్టు 31, ప్రజా జ్యోతి న్యూస్ -** హొళగుంద మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో కొలువుదీరిన శ్రీ వీరభద్రేశ్వరస్వామి నందికోలోత్సవం సోమవారం అశేష భక్తజన సమక్షంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆదివారం రాత్రి నుంచే శ్రీ వీరభద్రేశ్వరస్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించడంతో పాటు భజన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున గ్రామ శివారులోని బావి వద్ద గంగమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వీరభద్రేశ్వరస్వామి వేషధారణలో ఇద్దరు భక్తులు "అహో రుద్ర.. వీరభద్ర.." అంటూ ప్రవచనాలు చెబుతూ, శాస్త్రాలు గుచ్చుతూ నందికోలును మోసుకుని యువకులతో కలిసి గ్రామ పురవీధుల్లో ఉత్సాహంగా ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నందికోలు ఊరేగింపు దేవాలయానికి చేరుకుంది. ఆలయ పూజారులు పంపయ్యస్వామి, రాజయ్యస్వామిల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు స్వామివారికి రుద్రాభిషేకం, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా గ్రామంలో నందికోలోత్సవాన్ని ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఉత్సవానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భోజన వసతి కల్పించారు. నందికోలోత్సవంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి జలయజ్ఞం ఒక భగీరథ ప్రయత్నం

**నాడు ఆయన చేసిన పనుల ఫలాలు**

**నేడు ప్రకాశం జిల్లాకు తరలి వస్తున్న జలాలు...**

**ఈ ప్రయత్నం మొదలు పెట్టింది వై యస్ ఆర్**

**2 టన్నెల్ తవ్వకాలు పూర్తి చేసింది జగన్....**

**చివరగా చంద్రబాబు నాయుడు గారి చేసింది ఏమి లేదు తూతూ మంత్రంగా మమ అనిపించే పనులు మాత్రమే చేపించారు...**

**నంద్యాల:ఆగస్టు=31ప్రజాజ్యోతి** వెలిగొండ ప్రాజెక్టు చరిత్ర ఇదీ... ఎవరి హయాంలో ఏం జరిగిందో ప్రజలకు తెలియాలి! వెలిగొండ ప్రాజెక్టు విషయంలో రాజకీయాలు పక్కన పెట్టి, ఎవరు ఎప్పుడు ఏ పని చేశారు? ఎంత పురోగతి సాధించారు? అన్నది తెలుసుకుందాం

**1996 -- చంద్రబాబు నాయుడు హయాం..**

వెలిగొండ ప్రాజెక్టుకు తొలి శంకుస్థాపన జరిగింది.

అయితే ఆ తర్వాత ప్రాజెక్టు నిర్మాణం ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదు, అసలు పనులే జరగలేదు. శంకుస్థాపనకు మాత్రమే పరిమితం అయ్యారు చంద్రబాబు నాయుడు పనులు మొదల వడానికి 2004 రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేదాకా సమయం పట్టింది.. అంటే 1996 నుండి 2004 వరకు చంద్రబాబు నాయుడు గారే ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తొమ్మిదేళ్ల కాలంలో ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎందుకు 9 ఏళ్ల కాలంలో ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారు..ఒక ఇటుక రాయి కూడా వెలుగొండ ప్రాజెక్ట్ కోసం వేసింది లేదు శంకుస్థాపన తప్ప..

**2004--2009 -- వైఎస్ రాజశేఖర రెడ్డి హయాం**

వైఎస్సార్ ముఖ్యమంత్రి అయిన తర్వాత వెలిగొండకు కొత్త ఊపిరి వచ్చింది. జలయజ్ఞంలో భాగంగా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లి, రెండు భారీ టన్నెళ్లతో పాటు ప్రాజెక్టు ప్రధాన నిర్మాణాలకు సంబంధించిన పనులను వేగవంతం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు అసలు నిర్మాణ దశకు వెళ్లింది వైఎస్సార్ హయాంలోనే. 2009--2014 -- కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంవైఎస్సార్ మరణం తర్వాత కూడా పనులు కొనసాగాయి. అయితే నిధులు, కాంట్రాక్టు సమస్యలు, నల్లమల కొండల్లో అత్యంత క్లిష్టమైన భూగర్భ పరిస్థితులు తదితర కారణాలతో పనులు ఆగిపోయాయి.. వైయస్సార్ గారి ఆశయం అక్కడితో ఆగింది..

**2014--2019 -- చంద్రబాబు నాయుడు హయాం**

ఈ కాలంలో టన్నెల్ పనులు కొనసాగాయి. 2018 నాటికి మొదటి టన్నెల్‌లో సుమారు 13.6 కి.మీ మేర తవ్వకం పూర్తయింది. అయితే రెండు టన్నెళ్ల పనులు పూర్తి కాలేదు.. అంటే 2014 నుండి 2019 వరకు కేవలం 6.6 కిలోమీటర్ల తవ్వకం మాత్రమే చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం చేసింది అంతకంటే చేసిందేమీ లేదు...

**2019--2024 -- వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాం**

ఇక్కడే వెలిగొండ పనులకు మరోసారి గణనీయమైన వేగం వచ్చింది. 2021 జనవరిలో మొదటి టన్నెల్ తవ్వకం పూర్తయింది. రెండో టన్నెల్ పనులను కూడా వేగవంతం చేశారు. 2024 జనవరిలో రెండో టన్నెల్ తవ్వకం పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. 2024 మార్చి 6న రెండు టన్నెళ్లను జాతికి అంకితం చేశారు జగన్మోహన్ రెడ్డి మొత్తం 37.587 కి.మీ టన్నెల్ తవ్వకంలో 30.901 కి.మీ (82.2%) వైఎస్ఆర్ ప్రారంభించిన దశ ం జగన్ హయాంలో, 6.686 కి.మీ (17.8%) 2014--19 చంద్రబాబు హయాంలో జరిగింది అంటే వైఎస్సార్ వెలిగొండకు బలమైన పునాది వేస్తే, జగన్ గారు రెండు ప్రధాన టన్నెళ్లను పూర్తి చేసే స్థాయికి ప్రాజెక్టును తీసుకెళ్లారు.



**2024--2026 -- ప్రస్తుత కూటమి ప్రభుత్వం**

మిగిలిన పనుల్లో టన్నెల్ లైనింగ్, ఫీడర్ కాలువ, రిటైనింగ్ వాల్, నిర్వాసితుల పునరావాసం, ఇతర అనుబంధ పనులను పూర్తి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**వెలిగొండ ఒక్కరోజులో పుట్టిన ప్రాజెక్టు కాదు.**

1996 -- ప్రారంభ ఆలోచన/శంకుస్థాపన 2004 తర్వాత -- వైఎస్సార్ హయాంలో ప్రధాన నిర్మాణానికి బలమైన పునాది 2014--19 -- చంద్రబాబు హయాంలో నెమ్మదింపులో పనులు కొనసాగింపు..2019--24 -- జగన్ హయాంలో రెండు ప్రధాన టన్నెళ్ల పూర్తి..2024--26 -- మిగిలిన ఎండ్ కార్డ్ పనుల పూర్తి దిశగా కూటమి ప్రభుత్వం కాబట్టి "వెలిగొండను మేమే చేశాం" అని ఒక్క ప్రభుత్వం మాత్రమే మొత్తం క్రెడిట్ తీసుకోవడం కంటే...మూడు దశాబ్దాల చరిత్రను ప్రజల ముందు ఉంచి ఎవరి హయాంలో ఎంత పని జరిగిందో చెప్పడం నిజాయితీ...కానీ వెలిగొండకు పునాది బలంగా వేసిన వైఎస్సార్ గారి పాత్ర, రెండు ప్రధాన టన్నెళ్లను పూర్తి చేసిన జగన్ గారి పాత్రను మాత్రం చరిత్రలో

# జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం

## -- వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్ర, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి




**అనంతపురం ఆగస్టు 31 ప్రజా జ్యోతి న్యూస్** రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :- వైయస్ జగన్మోహన్ రెడ్డి అంటే ఒక నమ్మకమని.. చంద్రబాబు అంటే మోసమని వైఎస్ఆర్సిపి యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని 23, 24, 25 డివిజన్లలో 40, 41, 42, 43 సచివాలయాల పరిధిలో ఉన్న యువజన విభాగం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ విభాగం బలోపేతం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా యువజన ట్రేడ్ విభాగలను బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందిందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తును గుర్తింపు ఉంటుంది భరోసా ఇచ్చారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నాడని విమర్శించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేశారని కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. సూపర్ సెక్స్ పేరుతో ప్రజలను సూపర్ చీటింగ్ చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా త్వరలోనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంపంగి రామాంజనేయులు, వార్డు కన్వీనర్ నిజాం, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్ పీర, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే చిరంజీవి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి హర్షవర్ధన్ , యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మసూద్ , సోషల్ మీడియా నగర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**





**మదనపల్లి, ఆగస్టు 31 ప్రజా జ్యోతి** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ ఏ. వెంకటేష్, కెఆర్ఆర్సి ఎస్డిసి చంద్రశేఖర్ రెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలని, గ్రీవెన్స్ పై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్వహించే ఐవిఆర్ఎస్ కాల్స్ నందు పాజిటివ్ పర్ఫార్మెన్స్ (సానుకూల పనితీరు) ప్రజల నుండి సేకరించే అభిప్రాయాలలో పురోగతి సాధించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన పనితీరుపై దృష్టి పెట్టి రాష్ట్రంలో జిల్లాను మెరుగైన స్థానంలో ఉండేలా కృషి చేయాలని తెలిపారు.అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.లిప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్నిలి1. మదనపల్లి మండలం అంగళ్లకు చెందిన గ్రామస్తులు.. గ్రామంలో 3000 ఇండ్లు ఉన్నాయని, హంద్రీనీవా కాలువ ద్వారా త్రాగునీటిని విడుదల చేయాలని, అలాగే తొంగవారిపల్లె, ఎగువ మల్లయ్య కొండకు వెళ్లడానికి కాలువపై బ్రిడ్జి నిర్మించాలని అర్జీ సమర్పించారు. 2. పుంగనూరు మండలం నేటిగుట్టవారిపల్లె పంచాయతీ అరంకు పల్లెకు చెందిన గ్రామానికి చెందిన జి వెంకటరమణ... అరంకు పల్లె, కంబవారి పల్లె, పీర్లవారి ఇండ్లు, దిగువ కొండమీద పల్లె, ఆవులవారి పల్లె, ఏటిగడ్డ కమ్మపల్లె 6 గ్రామాల వారికి రేషన్ షాపు 12కిమీ దూరం ఉందని, ఈ గ్రామాల వారందరికీ దగ్గరలో ఒక రేషన్ షాపును నూతనంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు.3. కలకడ మండలం మండలం, ముడియం వారి పల్లె గ్రామానికి చెందిన షేక్ బాదుల్లా సాహెబ్... గ్రామంలో ఉన్న 1.92 ఎకరాల భూమిని పెద్దల కాలం నుండి సాగు చేసుకుంటున్నామని, ప్రస్తుతం ఈ భూమి చుట్టూ ఇతరులు కంచె వేశారని విచారణ చేసి తమకు న్యాయం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 316 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బడి బయట బాలుడికి బంగారు భవిష్యత్తు చూపిన ఉపాధ్యాయుడు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)** బర్త్ సర్టిఫికెట్ లేదనే కారణంతో ఆధార్ కార్డు చేయించుకోలేక , ఆధార్ కార్డు లేకపోతే పాఠశాలలో చేరడం వీలుకాక పారా జోసఫ్ అనే విద్యార్థి గత కొద్ది సంవత్సరాలుగా పాఠశాలలో చేరకుండా బడి బయట తిరుగుతూ కాలాన్ని, మరియు తన జీవితాన్ని వృధా చేసుకుంటూ ఉండడాన్ని కొత్తచెరువు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయిన యం.మునెయ్య గమనించి ఆ విద్యార్థి జీవితం వృధా అవుతుందని వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి ద్వారా అనేక ప్రయత్నాలు చేసి ( నోటరీ రాయించి విఫలం కావడం, పంచాయతీ సెక్రెటరీ గారి లెటర్ తో కూడా విఫలం అయినందున ) , చివరికి ఉచిత ఆధార్ క్యాంప్ నే తమ పాఠశాలలో నిర్వహించి నివాస స్థలం సర్టిఫికెట్ రాసి ఎమ్మార్వో ద్వారా సంతకం చేయించి ఆ సర్టిఫికెట్ తో ఆధార్ కార్డు చేయించడం ద్వారా చివరికి ఆ విద్యార్థిని పాఠశాలలో చేర్పిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థి, అతని తల్లిదండ్రులు సంతోషించారు.దీనితో ఒకే కుటుంబంలో పుట్టిన నలుగురు విద్యార్థులకి ఆధార్ కార్డు చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న పేద కుటుంబానికి కొత్తచెరువు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మునెయ్య గత సంవత్సరంలో ముగ్గురు విద్యార్థులకు ఈ సంవత్సరం ఒకరికి మొత్తం నలుగురు విద్యార్థులకి ఆధార్ కార్డులు చేయించి వారిని పాఠశాలలో చేర్పించినందుకు ఆ కుటుంబ సభ్యులైన తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యా యుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతే కాక 2025 జూన్ ట్రాన్స్ ఫర్ లలో ఆ పాఠశాలకు మునెయ్య వచ్చినపుడు ఆ పాఠశాలలో 21 మంది విద్యార్థుల ఉన్నారు. కానీ నేడు ఆ ఉపాధ్యాయుని కృషి వల్ల, విద్యార్థులలో మంచిగా విద్యాబుద్ధులు నేర్పడం వల్ల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగి, ఇప్పుడు ఆ పాఠశాలలో మొత్తం విద్యార్థులు దాదాపుగా 40 మందికి చేరుకోవడం జరిగింది. దీంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆ పాఠశాల ఉపాధ్యాయుడైన మునెయ్య ను మెచ్చుకుంటున్నారు.

## పెనుమూరు మండలంలో ఉన్న మాదిగల సమస్యలపైన మండల అధికారులను కలిసిన యండిపిఎస్ నాయకులు



**చిత్తూరు ఆగస్టు 31 ప్రజా జ్యోతి** యండిపిఎస్ మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ అన్న ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం అధికారులను కలిసిన. యండిపిఎస్ రాష్ట్ర,జిల్లా మరియు నియోజకవర్గ, మండల నాయకులు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ని కలిసిన యండిపిఎస్ నాయకులు ఎస్ ఐ తో మాట్లాడుతూ యండిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అయిన పెద్దపల్లి శేఖరన్న గారి నాయకత్వంలో పనిచేస్తున్న మేము మాదిగలకు ఏ సమస్యలు వచ్చినా ఆయన ఏ విధంగా మాదిగల సమస్యలు పరిష్కరిస్తున్నారో ఆయన అడుగుజాడల్లో మేము కూడా నడుస్తున్నామని చెప్పడం జరిగింది.మాదిగ గ్రామాల లో ఉన్న ప్రజలకు లాండ్ అండ్ ఆర్డర్ చట్టాల గురించి నెలకు ఒకసారి జరిగే మేజర్ గ్రామంలో సివిల్ రైట్స్ ప్రోగ్రాంలో ఈ విషయాల గురించి తెలియ చెప్పాలని వాళ్లకి అవగాహన కల్పించాలని సమస్యల పైన వచ్చిన మాదిగ జాతి ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు చొరవ చూపాలని చెప్పడం జరిగింది ఎస్ ఐ మాట్లాడుతూ మాదిగ ప్రజల ఏ సమస్యలైనా మా దృష్టికి వచ్చిన యెడల యండిపిఎస్ లీడర్ల ద్వారా ఆ సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పడం జరిగినది. అనంతరం దుశ్యాలవతో సత్కరించిన యం డి పి ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో యం డి పి ఎస్ మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరు పురుషోత్తం, చిత్తూరు జిల్లా అధ్యక్షులు పోటుకనుమ మాధవ గౌరవ అధ్యక్షులు నీరుకొండ చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు సద్దుల హరిప్రసాద్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ అధ్యక్షులు వేలూరు లక్ష్మయ్య పెనుమూరు మండల అధ్యక్షులు 1.సి.సుబ్రహ్మణ్యం 2. మండల ఉపాధ్యక్షుడు- పి యతిష్ 3. మండల గౌరవ అధ్యక్షుడు ఎన్ వెంకటేష్ 4. మండల ఇంచార్జ్ పి సుబ్రహ్మణ్యం 5. యూత్ లీడర్ పులికల్లు గోపి 6. ప్రధాన కార్యదర్శి పి దామోదరం 7. ప్రచార కార్యదర్శి డి కృష్ణయ్య 8. వర్కింగ్ ప్రెసిడెంట్ జి ఢిల్లీ బాబు 9. కార్యదర్శి సి ఈశ్వర్ 10. కోఆర్డినేటర్ పి మోహన్ 11. కమిటీ నెంబర్ టి సాయి చరణ్ 12. ఐరాల మండలం ఉపాధ్యక్షులు టి.కన్నయ్య ఈ కార్యక్రమాలలో మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సంచార అర్ధసంచార దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించిన బిజెపి నాయకులు




**ఆగస్టు 31 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇన్చార్జి శ్రీనివాస్ నాయుడు :-**సంచార అర్ధ సంచార విముక్తి దినోత్సవం సందర్భంగా అనంతపురం నగరంలో నిర్వహించిన స్ఫూర్తి ర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ కొనకొండ్ల రాజేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బిఎల్ఏ 1 ముప్పూరి దేవరాజ్. ఈ ర్యాలీని ఉద్దేశించి బిజెపి నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో వివక్షకు గురైన సంచార అర్ధ సంచార జాతుల వారికి బీసీ సర్టిఫికెట్ ప్రభుత్వం ఇచ్చే విధంగా భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిందని అదేవిధంగా సమాజంలో వారికి గుర్తింపును తీసుకువచ్చి అట్టడుగు వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పలాలందే విధంగా భారతీయ జనతా పార్టీ కృషి చేసిందని భారతీయ జనతా పార్టీ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియ జేశారు.సంచార అర్ధ సంచార జాతుల వారికి విద్య ఉపాధి అవకాశాలలోనే కాక రాజకీ యాలలో కూడా రిజర్వేషన్ కల్పించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదోని ఎమ్మెల్యే ౹ా ఎ పార్థసారథి గారు మాట్లాడుతూ దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు బీసీ ముద్దుబిడ్డ అయినందువల్లనే దేశంలో అట్టడుగు వర్గాల వారికి నిమ్న జాతుల వారికి సంజార అర్ధ సంచార జాతుల వారికి న్యాయం జరిగందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంచార అర్ధ సంచార జాతులకు చెందిన బుడగ జంగాల మదరాశి కురుబలు ఎరుకలు వాల్మీకులు హరిదాసులు గొరవయ్యలు గంగిరెద్దు వాళ్లు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరవకొండ వివేకానంద స్కూల్ అక్రమాలపై జాయింట్ కలెక్టర్ తీవ్ర ఆగ్రహం

**-- తక్షణ విచారణకు ఆదేశం**

**-గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన రవి నాయక్**


అర్జీ
ప్రజా సమస్యల పరిష్కార వేదిక
కలెక్టరు వారి కార్యాలయము, అనంతపురము జిల్లా
తేది: 31-08-2026
అర్జీదారుని పేరు/సంస్థ పేరు: M. Ravi Naik
అర్జీదారుని యొక్క ఆధార్ నెం.: 9369 0228 0230
అర్జీదారుని/సంస్థ యొక్క ఫోన్ నెం: 9391785587
అర్జీదారుని/సంస్థ యొక్క చిరునామా: Uma Nagar, Yellamma Temple, Old Town, Ananthapuramu.
అర్జీదారుని/సంస్థ యొక్క సమస్య:
సంబంధిత శాఖ వివరములు:
నమోదు చేయు అధికారి సంతకము & తేది:
అర్జీదారుని సంతకము

**ఆగస్టు 31 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** ఉరవ కొండలోని వివేకానంద స్కూల్లో మౌలిక వసతులు లేకపోవడం, అనుమతులు లేని "గురుసాయి స్కూల్" భవనంలో వివేకా నంద అక్రమంగా రెండో బ్రాంచి నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతు న్నారన్న అర్జీపై జిల్లా జాయింట్ కలెక్టర్ తీవ్రంగా స్పందించారు.వివేకానంద యాజ మాన్యాం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అందిన వినతిపత్రంపై స్పందించిన జేసీ... అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహించినా, విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘించినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై డీఈఓ గారికి తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి సమగ్ర నివేదిక సమర్పించాలని, నిబంధనలు అతిక్రమించినట్లు తేలితే వివేకానంద స్కూల్ను సీజ్ చేయడంతో పాటు అక్రమ లీజుకు బాధ్యులైన భవన యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

## గిరిజన విద్యార్థిని జాహ్నవి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

**బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**గిరిజన సమాఖ్య జిల్లా నాయకుడు వాసం రాము డిమాండ్**


గిరిజన సమాఖ్య జిల్లా నాయకుడు వాసం రాము

**ఎటపాక, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం కోతులగుట్ట గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని తెల్లం జాహ్నవి మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సమాఖ్య జిల్లా నాయకుడు రాము వాసం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎటపాకలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న జాహ్నవి ఆరోగ్య పరిస్థితిని కనీసం తల్లిదండ్రులకు కూడా తెలియజేయకుండా పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర ఆవేదన కలిగించే విషయమన్నారు. విద్యార్థిని అస్వస్థతపై సకాలంలో స్పందించి మెరుగైన వైద్యం అందించి ఉంటే ప్రాణాలు దక్కేవని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాహ్నవి మృతికి కారకులైన బాధ్యులను వెంటనే విధుల నుంచి తొలగించి, పూర్తి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. శిరీష కుటుంబానికి న్యాయం చేయాలి తెలంగాణలో మానభంగానికి గురై మృతి చెందిన శిరీష ఘటనపై కూడా ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రాము వాసం కోరారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వాలు కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని, సమాజంలో ఇలాంటి అకృత్యాలు పునరావృతం కాకుండా నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని డిమాండ్ చేశారు.

# దివ్యాంగుల యు డి ఐ డి కార్డులను ప్రభుత్వ ఆసుపత్రిలో నిల్వ ఉంచకుండా వికలాంగులకు వెంటనే పంపిణీచేయాలి

**గుంతకల్లు ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** వికలాంగుల కోసం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన టువంటి యూనిక్ డిసేబులిటీ ఐడెంటి (యు డి ఐ డి) కార్డులను గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని భారత రాజ్యాంగ అవగాహ న వేదిక ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం లో నిర్వహించిన పిజిఆర్ఎస్ లో కి ఆర్డీవో కార్యాలయం లో ఏఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల సాధన సమితి అధ్యక్షురాలు గుంతకల్లు పద్మ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన యూనిక్ డిసబిలిటీ ఐడెంటి కార్డు లను ప్రభుత్వ ఆసుపత్రిలో పంపిణీ చేయకుండా దాదాపుగా రెండు సంవత్సరాల నుండి ఒక మూలన ఉంచి ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. యూనిక్ డిసేబులిటీ ఐడెంటి కార్డు అనేది వికలాంగులకు అత్యంత ముఖ్యమైన అధికారిక గుర్తింపు పత్రం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్, విద్య, ఉపాధి, రవాణా రాయితీలు, సహాయక పరికరాలు తదితర ప్రయోజనాలను పొందేందుకు కార్డు/వికలాంగత్వ ధ్రువీకరణ పత్రం ముఖ్య మైన ఆధారంగా ఉపయోగ పడుతుంది. అటువంటి ముఖ్యమైన కార్డులు సంబంధిత వికలాంగులకు అందకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా రెండు సంవత్సరాల నుంచి నిల్వ ఉండటం వల్ల, ఇప్పటి కే కార్డు కోసం ఎదురుచూ స్తున్న వికలాంగులు అనేక ప్రభుత్వ ప్రయోజనాలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. కావున ఆర్డీవో ఈ



విషయం పై తక్షణమే స్పందించి ఐడి కార్డులను పంపిణీ చేయకుండా ఉన్న అన్ని కార్డులను గుర్తించి, వాటికి సంబంధించిన లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, సంబంధిత వికలాంగులకు వెంటనే యూ డి ఐ డి కార్డులను పంపిణీ చేయించి, కార్డులు ఎందుకు ఇంతకాలం పంపిణీ కాలేదో సంబంధిత అధికారుల నుండి వివరణ తీసుకుని, భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవా లని, కార్డులు పొందాల్సిన వికలాంగులకు పంపిణీ తేదీ, స్థలం గురించి ముంద స్తుగా సమాచారం అందించాలని కోరుతూ వికలాంగుల హక్కులు మరియు సంక్షేమాన్ని దృష్టిలో



ఉంచుకొని ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి, ప్రభుత్వ ఆసుపత్రిలో మూలకు చెత్త కుప్పలుగా పారేసి ఉన్న గుంతకల్లు తాడిపత్రి కళ్యాణ్ దుర్గం పుట్టపర్తి హిందూపూర్ రాయదుర్గం మన జిల్లా లో అన్ని ఊర్లవి దివ్యాంగుల ఐడీ కార్డులను సంబంధిత వికలాంగుల చేతికి చేర్చేలా తక్షణ చర్యలు తీసుకోవాలని భారత రాజ్యాంగ అవగాహన వేదిక తరపున కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ అవగాహన వేదిక 33 వ వార్డు ప్రతినిధి బి. వేణు, దివ్యాంగుల హక్కుల సాధన సమితి అధ్యక్షురా లు గుంతకల్లు పద్మావతి, రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధులు జింకల వేణుగోపాలు, బి పెద్ద నాగరాజు, నాలుగో వార్డ్ ప్రతినిధి బి, రామాంజనే యులు, తలారి ఆనంద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టుకు జీవం పోసింది ఎన్టీఆర్ తీసుకొచ్చిన 409 జీవో

## రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ఆగస్టు 31 ప్రజా జ్యోతి** వెలిగొండ ప్రాజెక్టుకు జీవం పోసిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు గారికే దక్కుతుంది. ఆయన తీసుకొచ్చిన 409 జీవోతో వెలిగొండ ప్రాజెక్టుకు పునాది పడింది. అనంతరం చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, పట్టుదలతో ప్రాజెక్టు పనులు ముందుకు సాగాయి.వెలిగొండ ప్రాజెక్టు విషయంలో క్రెడిట్ చోరీ చేసుకోవడం కోసం సాక్షి మీడియా వాస్తవాలను వక్రీకరించడం పరిపాటిగా మార్చుకుంది. వాస్తవాలను ప్రజల ముందు ఉంచకుండా మూడు రోజులు ముందు, మూడు రోజులు వెనుక జరిగిన విషయాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది.జగన్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.1,200 కోట్లతో మట్టి పనులు చేపట్టి వాటినే గొప్పగా ప్రచారం చేసుకున్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్వాసితులకు పునరావాసం కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. దాన్ని కూడా రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకోవడం సరికాదు.ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు. ఆయన హయాంలో రాయలసీమకు సంబంధించిన అనేక ప్రాజెక్టులను పక్కన పెట్టారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అందుబాటులో ఉన్న నిధులను సైతం సద్వినియోగం చేసుకోలేకపోయారు. ఫలితంగా రాయలసీమకు సాగునీరు అందించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.నాడు--నేడు కార్యక్రమాల్లో సైతం భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. జగన్ చుట్టూ ఉన్న నాలుగు స్తంభాలు విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి.ఇప్పుడు వారిలో ఒకరు అప్పటి పాలనకు సంబంధించిన వాస్తవాలు బయటకు వస్తున్నాయి.రాష్ట్రాన్ని ప్రాంతాల వారిగా ఇసుక, మద్యం, మైనింగ్‌లను పంచుకుని దోపిడీ చేశారు.నాడు నేడు కార్యక్రమం ద్వారా 11 వేల కోట్ల రూపాయలు జగన్ తన అనునాయులతో కలిసి దోచుకున్నారు.రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లె, కుప్పం వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది.2019లోనే చంద్రబాబు ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే రాయలసీమలోని అనేక సాగునీటి ప్రాజెక్టులు ఈపాటికే పూర్తయ్యేవని



ప్రజలు భావిస్తున్నారు. ప్రాజెక్టులు పూర్తయి ఉంటే ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఎన్నో పరిస్థితులను మరింత సమర్థవం తంగా ఎదుర్కొనే అవకాశం ఉండేది.డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్స హిస్తూ సబ్సిడీలతో రైతులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రాయలసీమలో వ్యవసాయానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. రాబోయే రోజుల్లో సుమారు రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో హార్టికల్చర్ ఆధారిత ఆర్థిక వ్యవస్థను రాయలసీమలో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.రాష్ట్రంలో ఏ మంచి కార్యక్రమం జరిగినా దానికి వైసీపీ నేతల ఓర్వలేకపోతున్నారు.కృష్ణా నది నీటి ప్రవాహాలను అడ్డుకునే శక్తి, ధైర్యం ఏ వైసీపీ నాయకుడికీ లేదు.రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, రైతుల సంక్షేమమే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యం. వెలిగొండతో పాటు పెండింగ్‌లో ఉన్న ప్రతి సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేసి రాయలసీమకు శాశ్వత నీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ సంకల్పం.

# సంచార జాతుల సాధికారతే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం






**-ఎమ్మెల్యే పార్థసారథి**

**-అనంతపురంలో ఘనంగా సంచార జాతుల విముక్త దివస్ వేడుకలు**

**ఆగస్టు 31 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జీ శ్రీనివాస్ నాయుడు** :-సంచార జాతుల సాధికారత, ఆత్మగౌరవమే ఎన్డీఏ ప్రభుత్వం, బీజేపీ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు.సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల ఆత్మగౌరవం, హక్కులు, అభ్యున్నతిని చాటిచెప్పేలా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో సంచార జాతుల విముక్త దివస్ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి సంచార జాతుల ప్రజలు వేల సంఖ్యలో హాజరయ్యారు. అనంతపురం నగర ప్రధాన వీధుల్లో తమ సాంప్రదాయ కళలు, సంస్కృతిని ప్రతిబింబించేలా వారు చేసిన ప్రదర్శనలు కనుల పండుగగా సాగాయి. నగరమంతా సంచార జాతుల సంస్కృతి ఉట్టిపడేలా వేడుక అద్భుతంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. సమాజంలో చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ సంకల్పం అన్నారు. బ్రిటిష్ కాలంలో క్రిమినల్ యాక్ట్ పేరుతో అణచివేతకు గురైన సంచార జాతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందన్నారు. డీనోటిఫైడ్ కమిషన్ బోర్డుల ఏర్పాటు, అర్హులైన వారికి గుర్తింపు కార్డులు, కుల ధృవీకరణ పత్రాల జారీకి కృషి చేస్తోందన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ.. తరతరాలుగా వివక్షను ఎదుర్కొన్న సంచార జాతుల చరిత్రను, వారి ఆత్మగౌరవాన్ని భావితరాలకు తెలియజేసేందుకే బీజేపీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సంచార జాతుల సంక్షేమం, సామాజిక సాధికారత కోసం ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 38 సంచార తెగలు, దేశవ్యాప్తంగా 1400 పైగా సంచార జాతులు ఉన్నాయని, వారిని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని చెప్పారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ నాగేంద్ర బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాము రామచంద్రారెడ్డి గారు (ఎక్స్ ఎమ్మెల్యే),
బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ ,
రాష్ట్ర కార్యదర్శి సంది రెడ్డి శ్రీనివాసులు,
స్టేట్ సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి
ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్ ,
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్ ,
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వసుంధర దేవి,
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకాల్ రెడ్డి
ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆర్ అశోక్ ,
ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి ,
ఓ బి సి రాయలసీమ జోనల్ ఇంచార్జ్ బంగారయ్య ,
ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చక్రధర్ యాదవ్ ,
కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉల్బల లక్ష్మణ్ గారు,
శ్రీ సత్యసాయి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అనిల్
ఖ.ౠా జిల్లా ప్రెసిడెంట్ ఆవుల దొడ్డ రాజశేఖర్, రాష్ట్ర మోర్చా అధ్యక్ష, కార్యదర్శి - మేడ్చల్ జిల్లా , పుల్లక్ ,బిజెపి సీనియర్ నాయకులు రత్నమయ్య,నంద్యాల జిల్లా మోర్చా ఇంఛార్జ శ్రీనివాస్ యాదవ్, ఓబిసి సత్యసాయి జిల్లా ఇంఛార్జ రవి కుమార్, కొలిమిశెట్టి దినేష్, రమీజాబేగం, బీజేపీ నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, వివిధ సంచార తెగల పెద్దలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎఫ్ ఏ సి) గా నీలం హరికృష్ణ



**గుంతకల్లు ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** స్థానిక గుంతకల్లు పురపాలక సంఘంలో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న నీలం హరికృష్ణ కు సోమవారం ఇంచార్జ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతి కల్పిస్తూ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ పబ్లిక్ హెల్త్ గుంటూరు అమరావతి వారు ఉత్తర్వులు ఇచ్చినారు. గుంతకల్లు పురపాలక సంఘంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పదవీ విరమణ పొందడంతో హరికృష్ణ ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎఫ్ఎసిగా బాధ్యతల స్వీకరించారు.కోరుతూ వికలాంగుల హక్కులు మరియు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి, ప్రభుత్వ ఆసుపత్రిలో మూలకు చెత్త కుప్పలుగా పారేసి ఉన్న గుంతకల్లు తాడిపత్రి కళ్యాణ్ దుర్గం పుట్టపర్తి హిందూపూర్ రాయదుర్గం మన జిల్లా లో అన్ని ఊర్లవి దివ్యాంగుల ఐడీ కార్డులను సంబంధిత వికలాంగుల చేతికి చేర్చేలా తక్షణ చర్యలు తీసుకోవాలని భారత రాజ్యాంగ అవగాహన వేదిక తరపున కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ అవగాహన వేదిక 33 వ వార్డు ప్రతినిధి బి. వేణు, దివ్యాంగుల హక్కుల సాధన సమితి అధ్యక్షురా లు గుంతకల్లు పద్మావతి, రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధులు జింకల వేణుగోపాలు, బి పెద్ద నాగరాజు, నాలుగో వార్డ్ ప్రతినిధి బి, రామాంజనే యులు, తలారి ఆనంద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆ రోజు కన్న కల - ఈ రోజు కలెక్టర్‌గా అందుకున్నా

**గవర్నర్ చేతుల మీదుగా మూడు గోల్డ్ మెడల్స్. బాపట్ల కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు అరుదైన గౌరవం**



**బాపట్ల ఆగస్టు 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చిన్ననాడు టీవీలో చూసిన ఓ దృశ్యం. మనసులో ముద్రపడిన ఓ కల.. భవిష్యత్తులో తాను కూడా గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవాలన్న ఆశ.. చివరకు జిల్లా కలెక్టర్‌గా అదే గౌరవం తనకు దక్కింది. ఒకటి కాదు. ఏకంగా మూడు గోల్డ్ మెడల్స్ అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ ఐఏఎస్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ తన అనుభూతులను పంచుకున్నారు. చిన్నతనంలో చదువుకునే రోజుల్లో జిల్లా కలెక్టర్లు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న దృశ్యాలను టీవీలో చూసేవాడినని, తాను కూడా ఒకరోజు అలాంటి గౌరవాన్ని అందుకోవాలని అప్పుడే కలలు కన్నానని తెలిపారు. ఆ చిన్ననాటి కల నేడు సాకారం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.బాపట్ల జిల్లాలో అత్యధిక సంఖ్యలో రెడ్‌క్రాస్ సభ్యులను చేర్పించేందుకు అధికారులు, సిబ్బంది చేసిన సమిష్టి కృషికి ఈ ఏడాది గోల్డ్ మెడల్ లభించిందన్నారు. గత ఏడాది జిల్లా ఫ్లాగ్ డే ఫండ్‌కు అధిక మొత్తంలో నిధులు సేకరించడంలో చేసిన కృషికి మరో గోల్డ్ మెడల్ అందుకున్నట్లు తెలిపారు. తిరుపతిలోని ఎస్వీఆర్ఆర్ ఆసుపత్రికి సంబంధించిన ఫైళ్లను సకాలంలో క్లియర్ చేయడంలో చేసిన కృషికి మూడో గోల్డ్ మెడల్ దక్కిందన్నారు. జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో గవర్నర్ చేతుల మీదుగా మూడు గోల్డ్ మెడల్స్ అందుకోవడం వ్యక్తిగతంగా ఎంతో సంతోషాన్ని కలిగించిందని కలెక్టర్ తెలిపారు. అయితే ఈ గుర్తింపు తన ఒక్కరి కృషి కాదని, తనతో కలిసి పనిచేసిన అధికారులు, సిబ్బంది సమిష్టి కృషికి దక్కిన గౌరవంగా భావిస్తున్నానన్నారు.ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచు కుని దాన్ని సాధించే దిశగా కష్టపడాలని కలెక్టర్ సూచించారు. చిన్ననాటి కలలను లక్ష్యాలుగా మార్చుకుని అంకితభావంతో పనిచేస్తే వాటిని తప్పకుండా సాకారం చేసుకోవచ్చన్నారు. జిల్లా అధికారులు కూడా తమ వృత్తిపరమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, డీపీఓ ఎల్. ప్రభాకర్‌రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, డీఎఫ్ఓ పి. సౌజన్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మెలగనూర్ నది దగ్గర భారీ మొసలి కలకలం



**కౌతాళం, ఆగస్టు 31 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని మెలగనూర్ గ్రామం నదిలో సోమవారం రోజున భారీ మొసలి కనిపించడంతో స్థానికులు,రైతులు, భయాందోళన కు గురయ్యారు.ప్రస్తుతం వర్షాకాలం కారణంగా నదులు నిండుగా ప్రవహిస్తుండటంతో మొసలి కాలువలు, నదీ తీరాల వైపు వస్తున్నాయని అధికారులు తెలిపారు.నదీ స్నానాలకు వెళ్లేవారు మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## ఫిర్యాదు వస్తే - పరిష్కారం కనిపించాలి

**54 మంది అర్జీదారుల సమస్యలు విన్న ఎస్పీ గడువులోగా పరిష్కరించాలని ఆదేశం**



**బాపట్ల ఆగస్టు 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అర్జీదారుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 54 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎస్పీకి వివరించారు. కుటుంబ, అత్తారింటి వేధింపులు, ఆర్థిక మోసాలు, స్థల వివాదాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ప్రతి అర్జీ వెనుక ఒక సమస్య ఉంటుందని బాధితుల ఇబ్బందులను అర్థం చేసుకుని చట్టపరిధిలో పరిష్కారం చూపాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ఎస్పీ సూచించారు.ఫిర్యాదులను కేవలం స్వీకరించడంతో సరిపెట్టకుండా, వాటిపై వెంటనే విచారణ ప్రారంభించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యల వివరాలతో కూడిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పీజీఆర్ఎస్ విభాగానికి పంపాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, రేపల్లె డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఎస్ఐ లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై,నూతన గృహ యజమానులకు శుభా కాంక్షలు తెలియజేసిన దేశాయి విశాల్ ధని



**కౌతాళం,ఆగష్టు 31 ప్రజా జ్యోతి** కౌతాళం మండల కేంద్రంలోనీ గోవింద రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి దేశాయి విశాల్ ధని ఈ నూతన గృహం ఆనందాలకు, ఆత్మీయతలకు, సుఖసంతోషాలకు నిలయంగా మారాలని,కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.నూతన గృహంలో నూతన ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ గృహ ప్రవేశం కార్యక్రమం అనంతరం కుటుంబ సభ్యులకు చిరుకానుకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి,మాజీ సర్పంచులు పాల్ దినకర్ ,సక్రి తిక్కయ,వడ్డే రాము,బేస్తా నారాయణ,సుగరప్ప, లింగన్న,వడ్డే గురు, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఖాదర్ లింగ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు



**కౌతాళం, ఆగష్టు 31 ప్రజా జ్యోతి** కౌతాళంలో జరిగిన లింగదహళ్లి కృష్ణారెడ్డి కుమారుడు గోవిందరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు,వేద మంత్రాల నడుమ జరిగిన ఈ శుభకార్యంలో, గోవిందరెడ్డి కుటుంబాన్ని తెలుగుదేశం నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజనంద్ గారు, తెలుగు యువత నాయకులు గొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కుంగ్ ఫూ మాస్టర్ అవార్డు అందుకున్న సత్తిబాబు.

**ఆలమూరు ఆగష్టు 31 (ప్రజాజ్యోతి):**ఇటీవల తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో సీనియర్ కుంగ్ ఫూ మాస్టర్ కందన్ గౌడ్ రాము ఆధ్వర్యంలో నిర్వహించిన కుంగ్ ఫూ కరాటే మాస్టర్ల ఐదవ వార్షికోత్సవ ఐక్యవేదికలో ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉషూ సెక్రెటరీ కె.సత్తిబాబుకి ఉత్తమ




కుంపు మాస్టర్ అవార్డు లభించింది. ఈ అవార్డును తెలంగాణ విక్టోరియా చోటా ఖాన్ కరాటే ఫౌండర్ మల్లికార్జున గౌడ్ చేతుల మీదుగా తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ మేరకు సత్తిబాబును పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ ఎంఎంటి టీం మాస్టర్స్ వెంకట్,విక్రమ్,రాజబాబు,మురళి, నాగరాజు,నాయుడు లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అవసరంలో ఉన్న పేదలకు రంగయ్య సత్రం అండ

### మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్



**బాపట్ల ఆగష్టు 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**పేద ప్రజల అవసరాలు తీర్చుకునేందుకు కంబాల రంగయ్య సత్రాన్ని పునః నిర్మాణం చేసినట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు.రూ 56 లక్షలతో పునఃనిర్మాణం చేసిన కంబాల రంగయ్య సత్రాన్ని ఆయన స్థానికులతో కలిసి సోమవారం ప్రారంభించారు. నాలుగు వసతి గదులు, భోజనాలు ఏర్పాటు చేసుకునేందుకు హాలు నిర్మాణం చేపట్టారు ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ పేద ప్రజల అవసరాలు తీర్చేందుకు 1937లో కంబాల రంగయ్య ఆయనకు చెందిన యావదాస్తిని దేవాదాయ ధర్మాదాయ శాఖకు అందజేశారన్నారు. భీమా వారి పాలెం కేంద్రంగా కంబాల రంగయ్య సత్రాన్ని నిర్మించారని కాలక్రమేనా శిథిలా వ్యవస్థకు చేరిందన్నారు. స్థానికుల కోరిక మేరకు తన వ్యక్తిగత నిధులు 56 లక్షల తొ కంబాల రంగయ్య సత్రన్ని నిర్మించామని, అద్దెనివాసాలలో నివసించే ప్రజలు ఈ సత్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సత్రంలో నిద్ర చేసుకోవడం, భోజనాలు ఏర్పాటు చేసుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవాలన్నారు. కమిటీ సభ్యులు నిత్యం అందుబాటులో ఉంటూ అవసరమైన వారికి అందిస్తారని,పేదలకు అత్యవసర సమయంలో ఉపయోగపడే సత్రం పునః నిర్మాణం చేసే అవకాశం తనకు రావడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ తాము కోరిన వెంటనే సత్రంను అన్నం సతీష్ నిర్మించారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు లేళ్ల నాగేశ్వరరావు,లేళ్ల వెంకట స్వామి,లేళ్ళ సత్యనారాయణ,ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి,లేళ్ళ నరేంద్ర,రౌతు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామినీ దర్శించుకున్న కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటేల్







**కౌతాళం ఆగస్టు 31 ప్రజా జ్యోతి** శ్రావణమాసం మూడవ సోమవారం సందర్భంగా స్వామివారి దర్శించుకున్న కర్నూలు జిల్లా ఎస్పీ ఉరుకుంద శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి వారి దేవస్థానమునందు శ్రావణమాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడినవి.ఈ సందర్భంగా శ్రీ విక్రాంత్ పాటిల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,కర్నూలు జిల్లా వారు దేవస్థానానికి విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమతి కె. వాణి డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వారి ఆధ్వర్యంలో ఎస్పీ గారికి దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌతాళం సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగేందర్ దేవస్థాన అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నిబద్ధత, అంకితభావ సేవలే గుర్తింపునిస్తాయి

**: ఎన్ వి రాజశేఖర్**

**30 ఏళ్ల పదవీకాలం.. సంతృప్తినిచ్చింది**

**సత్కారం తీపి జ్ఞాపకాన్ని మిగిల్చింది**

**ఉపాధ్యాయ వృత్తి ఎందరినో తీర్చిదిద్దింది**



**ప్రజాజ్యోతి, (పోడూరు) - ఆగస్టు -31 :** నిబద్ధత అంకితభావంతో చేసే ఉత్తమ సేవలు ఉపాధ్యాయ వృత్తిలో గుర్తింపును ఇస్తాయని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.వి రాజశేఖర్ అన్నారు. పోడూరు పెద్ద పేట ఎస్ డబ్ల్యూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కర్ని కృపారావు పదవీ విరమణ పురస్కరించుకుని సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట చంద్రశేఖర్ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కే.నాగరాజు, ప్రధాన కార్యదర్శి కే.పెద్దిరాజు, సహ అధ్యక్షులు బి. క్షేమమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు దిగుపాటి విజయ్ గోపాల్, తాళబత్తుల వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ కృపారావు 30 ఏళ్ల వృత్తి సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. పదవి విరమణ సన్మాన గ్రహీత కృపారావు మాట్లాడుతూ వృత్తి విద్యలో 30 ఏళ్ల పదవీకాలం సంతోషాన్ని సంతృప్తిని అందించింది అన్నారు. ఎందరో విద్యార్థుల ఉజ్వల భవితకు బాట వేసింది అన్నారు. పోడూరు స్కూల్లో మూడు సంవత్సరాల పదవి సేవలు మరుపురాని జ్ఞాపకాలను మిగిల్చాయ్ అన్నారు. తోటి ఉపాధ్యాయులు యుటిఎఫ్ ఎస్టీయూ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, చేతులమీదుగా ఈ ఘనసత్కారం తీపి జ్ఞాపకంగా మిగులుతుందన్నారు. ప్రతి ఒక్కరికి పేరు చెప్పిన ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.కార్యక్రమంలో ఎస్టియు నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, పాఠశాల ఎస్ఎంసి వైస్ చైర్మన్ గండికోట మావుళ్ళమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం**

**అందజేసిన రిటైర్డ్ ఉద్యోగస్తులు**




**బాపట్ల ఆగష్టు 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యదర్శి కె. ఏకాంబరేశ్వరబాబు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ ఐఏఎస్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70, 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లకు గతంలో అమలు చేసిన అదనపు పెన్షన్‌ను 10, 15 శాతానికి తిరిగి పునరుద్ధరించాలని కోరారు. పెన్షనర్ మరణించినప్పుడు అంత్యక్రియల ఖర్చుల కోసం గతంలో మాదిరిగా ఒక నెల పెన్షన్ మొత్తాన్ని అందించే విధానాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగులు, పెన్షనర్లకు అమలు చేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం ద్వారా నగదు రహిత వైద్యం అందడం లేదని, అనేక ఆసుపత్రుల్లో ముందుగా సొంతంగా డబ్బులు చెల్లించి వైద్యం చేయించుకోవాల్సి వస్తోందని తెలిపారు. వైద్య ఖర్చులు భారీగా పెరిగిన నేపథ్యంలో ఆరోగ్య కార్డు ద్వారా సమర్థవంతమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇవే కాకుండా వేతన సవరణ బకాయిలు, కరువు భత్యం బకాయిలు, మధ్యంతర భృతి తదితర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, వేతన సవరణ కమిషన్‌ను నియమించాలని కోరారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఏకాంబరేశ్వరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి ,ప్రధాన కార్యదర్శి కరి,కమలేశ్వరరావు ,బాపట్ల యూనిట్ ప్రెసిడెంట్ మరియు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్, సిద్దయ్యగారు,యూనిట్ ప్రధాన కార్యదర్శి కె, రామకృష్ణ, జీవ, బ్రహ్మం, వి,హరిహర ప్రసాద్ ఎన్జీవి, ప్రసాదరావు, ఎన్, సూర్యనారాయణ పీవీ,ప్రసాద్ తదితర సభ్యులుగూడ పాల్గొన్నారు.

# టీడీపీ ఆవిర్భావం నుంచి జెండా మోస్తు ప్రజల మధ్య కసినేని కుటుంబం

## సేవా కార్యక్రమాలు, యువతలో పట్టు, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక గుర్తింపు

## వైసీపీ తీవ్ర గాలిలో టీడీపీ వార్డు సభ్యునిగా సోదరుడు కసినేని చంద్రశేఖర్ నాయుడు ఏకగ్రీవం



**రాయచోటి ఆగస్టు 31 ప్రజా జ్యోతి** రాజకీయాల్లో కొందరు పదవుల కోసం పనిచేస్తారు. మరికొందరు పార్టీ కోసం, ప్రజల కోసం అంకితభావంతో శ్రమిస్తారు. అలాంటి యువ నాయకుల్లో రాయచోటి నియోజకవర్గం రాయచోటి మండలం, మాధవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కసినేని వీరమల్లు నాయుడు పేరు ముందువరుసలో వినిపిస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, యువతను చైతన్యపరుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందుతున్నారు. రాయచోటి మండలంలోని మాధవరంలో జన్మించిన కసినేని వీరమల్లు నాయుడు యువతతో మమేకమయ్యే నాయకుడిగా, సామాజిక సేవకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రస్తుతం మాధవరం గ్రామంలో రాజకీయాల్లో ఆయన పేరు చర్చనీయాంశంగా మారింది. రాయచోటి మండలశీలోని మాధవరంలో సుమారు 5 వేల మంది ఓటర్లు, 1350 కుటుంబాలు ఉన్న ఈ గ్రామంలో యువత, మహిళలు, మైనారిటీ వర్గాలతో కసినేని వీరమల్లు నాయుడుసన్నిహిత సంబంధాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండడం, సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయడం ఆయన ప్రత్యేకతగా పేర్కొంటున్నారు.కసినేని వీరమల్లు నాయుడు ఆ పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా, తన సొంత వనరులను వినియోగిస్తూ కార్యకలాపాలను విజయవంతం చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీడీపీ బలహీనంగా ఉన్న సమయంలో కూడా వెనుకడుగు వేయకుండా సోదరుడి కుమారుడు కసినేని మహేంద్ర నాయుడు పార్టీ కోసం నిలబడటం, యువగళశీ పాదయాత్రలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తో కలిసి నడవడం ఆయన వారి కుటుంబశీ టీడీపీ పట్ల నిబద్ధతకు నిదర్శనమని కార్యకర్తలు అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో స్థానిక ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీ చేసేందుకు చాలామంది వెనుకంజలో ఉన్న టీడీపీ పార్టీ ఉనికిని చాటేందుకు కసినేని వీరమల్లు నాయుడు ముందుకొచ్చారని పార్టీ కార్యకర్తలు గుర్తుచేస్తున్నారు. రాయచోటి నియోజకవర్గం మొత్తం వైసీపీ ఏకగ్రీవం చేస్తుంటే ములపల్లిలోని వార్డులో తన సొంత సోదరుడు కసినేని చంద్ర శేఖర్ ను అభ్యర్థిగా పెట్టి వార్డు సభ్యుని ఏకగ్రీవం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కళాశాల నిర్వహణ, అనుబంధ సేవలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడాప్రజల పట్ల విశ్వాసం ఉండటంతో వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీలు, భద్రత వంటి అంతాల్లో మహిళలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని పేర్కొంటున్నారు. అలాగే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ పరిధిలో సుమారు 5 వేల మందిని సభ్యులుగా చేర్చడంలో కసినేని వీరమల్లు నాయుడు కీలక పాత్ర పోషించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2024లో జరిగిన ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయానికి యువతను సమీకరించి కృషి చేశారని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. యువతలో ఆదరణ, పార్టీ పట్ల నిబద్ధత, సేవా కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉండే స్వభావం వంటి అంశాల కారణంగా కసినేని వీరమల్లు నాయుడు భవిష్యత్తులో టీడీపీ లో కీలక నాయకుడిగా ఎదుగుతారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. రానున్న స్థానిక సంస్థ వాతావరణంలో గ్రామ సర్పంచి అభ్యర్థి వంటి అంశాలపై ఇప్పటివరకు పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. తుది నిర్ణయం పార్టీ అధిష్టానానిదేనని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

# ఎమ్మిగనూరుకు ఇక 24 గంటల తాగునీరు!

## 157.3 కోట్ల సమగ్ర తాగునీటి పథకానికి శంకుస్థాపన

## స్వర్గీయ బి.వి. మోహన్ రెడ్డి చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం.

## అభివృద్ధిలో తాగునీరు, రోడ్లు--డ్రైనేజ్, చేనేత పార్కుకు ప్రాధాన్యం: ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి





**ఎమ్మిగనూరు, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు పట్టణ ప్రజలు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. పట్టణ ప్రజలకు 24 గంటల పాటు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న మాజీ మంత్రి స్వర్గీయ బి.వి. మోహన్ రెడ్డి చిరకాల స్వప్నాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేసింది.ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీనివాస్ టాకీస్ సర్కిల్ వద్ద ?157.3 కోట్ల విలువైన సమగ్ర తాగునీటి సరఫరా పథకానికి ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాలో గణనీయమైన మార్పు వచ్చే అవకాశం ఉంది.

**గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి తాగునీటి సరఫరా:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజారోగ్య, పురపాలక సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో ఈ పథకాన్ని రూపొందించారు. గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి ఎమ్మిగనూరు పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే విధంగా ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఉడిఫ్ ట్రాంచే (2024--25) కింద ఎన్ హెచ్ బి రుణ సహాయంతో ఈ పనులు చేపట్టనుండగా, నసీసీ లిమిటెడ్ , హైదరాబాద్ సంస్థ పనులను నిర్వహించనుంది.మూడు అంశాలకు అత్యధిక ప్రాధాన్యంఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు అభివృద్ధికి మూడు ప్రధాన అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఇంటికీ 24 గంటల తాగునీరు, పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, అలాగే ఇంటిగ్రేటెడ్ హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు తమ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.

“ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు ఈ ప్రాజెక్టు శాశ్వత పరిష్కారానికి బాటలు వేస్తుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా కార్యరూపంలోకి తీసుకువస్తున్నాం. మాటల్లో కాదు.. చేతల్లో అభివృద్ధి చూపించడమే మా లక్ష్యం” అని ఎమ్మెల్యే అన్నారు.

**చేనేతకు కొత్త ఊపిరి:**

ఎమ్మిగనూరు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు కీలకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. దీని ద్వారా చేనేత కార్మికులతో పాటు యువతకు స్థానికంగానే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**మైనారిటీ కాలనీలో పైప్‌లైన్ పనులకు శ్రీకారం:**

ఎమ్మెల్యే మైనారిటీ కాలనీకి వెళ్లి తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీ మసీదులో ప్రార్థనల్లో పాల్గొని స్థానికులతో ఆత్మీయంగా మాట్లాడారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**అభివృద్ధితో పాటు సంక్షేమం**

కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, స్త్రీ శక్తి ఉచిత బస్సు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



**హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు:**

దశాబ్దాలుగా పట్టణ ప్రజలను వేధిస్తున్న తాగునీటి సమస్యకు భారీ స్థాయిలో ప్రాజెక్టు మంజూరు కావడంతో ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. 24 గంటల తాగునీటి సరఫరా పథకం పూర్తయితే వేసవిలో తాగునీటి కోసం ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ప్రాజెక్టు పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. గురప్ప యాదవ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, సభ్యులు, పట్టణ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీకి పరిష్కారమే లక్ష్యం

### 152 వినతులు స్వీకరించిన కలెక్టర్ వినోద్‌కుమార్.

### పునరావృతం కాకుండా చర్యలు



**బాపట్ల ఆగస్టు 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**ప్రజలు అందించే ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 152 మంది అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా విని వినతులు స్వీకరించారు.అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్న కలెక్టర్, సంబంధిత అధికారులు వారితో మాట్లాడి చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఒకసారి పరిష్కరించిన సమస్య మళ్లీ అర్జీగా రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు ఉండాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత వారంలో పీజీఆర్ఎస్ అర్జీలను సమర్థవంతంగా పరిష్కరించిన భట్టిప్రోలు తహసీల్దార్ నాగరాజును కలెక్టర్ సత్కరించి అభినందించారు. నాణ్యతతో అర్జీలను పరిష్కరించడంతో గుర్తింపు లభించిందని తహసీల్దార్ తెలిపారు.కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో లవన్న, డీఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డీపీఓ ప్రభాకర్‌రావు, సీపీఓ ఏఎస్ రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్యాలు కాదు ఫలితాలే పనితీరుకు ప్రామాణికం

### అభివృద్ధి సూచికల్లో బాపట్లను ముందుకు తీసుకెళ్లాలి కలెక్టర్ వినోద్‌కుమార్



**బాపట్ల ఆగస్టు 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో క్షేత్ర స్థాయిలో కనిపించే ఫలితాలే అధికారుల పనితీరుకు కొలమానంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ ఐఏఎస్ అన్నారు. ప్రజలకు అందుతున్న సేవలు, ఆర్థిక పురోగతి, ఉపాధి కల్పన తదితర అంశాల్లో స్పష్టమైన మార్పు కనిపించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం పి4, కేపీఐఎస్, ప్రజల సానుకూల స్పందన, నెలవారీ ఆర్థిక పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఆదాయ వనరులను పెంచడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి కేవలం సమావేశాలు, శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు సరిపోవని, సూక్ష్మ ప్రణాళికతో నిరంతర పర్యవేక్షణ, పనిపై చిత్తశుద్ధి అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. గృహ నిర్మాణాలు, వైద్య సేవలు, ఆర్‌డబ్ల్యూఎస్, సహకార, పోలీస్, పశుసంవర్ధక, ఉద్యాన శాఖల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ప్రజలకు సచివాలయాల ద్వారా అందుతున్న సేవలపై వారి స్పందనను కూడా పనితీరు అంచనాలో పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. డీవీఐపీలు, సీవీఐపీలు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గాల అభివృద్ధి, పనితీరు ఆధారంగా గ్రేడింగ్ ఉంటుందని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సీపీఓ షాలేము రాజు, డీఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డీపీఓ ప్రభాకర్‌రావు, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఆంజనేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు తదితరులు పాల్గొన్నారు.

## రంబాల నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి



రంబాల నాగేశ్వరరావు మాతృమూర్తి మృతికి సంతాపం తెలుపుతూ, కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**ఎటపాక, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎటపాక మండల సీనియర్ నాయకులు రంబాల నాగేశ్వరరావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం లక్ష్మీపురంలోని ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తల్లిని కోల్పోయిన బాధలో ఉన్న నాగేశ్వరరావును, వారి కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాతృమూర్తి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులంతా ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, రాష్ట్ర కార్యదర్శి కురినల బుజ్జి, జడ్పీటీసీ ఉబ్బ సుష్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, పురుషోత్తపట్నం ఎంపీటీసీ రామ్ రెడ్డి, చింతూరు జడ్పీటీసీ మురళి, చింతూరు మండల పార్టీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, వైస్ ఎంపీపీ చిన్ని, రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షుడు, దేవీపట్నం మండల ఎంపీపీ మురళి, ఎంపీటీసీ అంజలి, తోట శశికుమార్, ఆకుల దయాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మారాసు నాగేశ్వరరావు, నాగరాజు, పిచ్చుకలపాడు మాజీ సర్పంచ్ రాంబాబు, చల్లమణి, స్వరూప, దుద్దుకూరు వెంకటేశ్వరరావుతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన శ్రేణులు సమాయత్తం

## అనంతగిరిలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం





**అనంతగిరి మండలం. ఆగస్టు 31. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అనంతగిరి మండల జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం మండల కేంద్రంలో జరిగింది. జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడుచిట్టం మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అరకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చెట్టి చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలమైన ఫలితాలు సాధించే విధంగా ఇప్పటి నుంచే గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి పంచాయతీలో పార్టీ పరిస్థితిని సమీక్షిస్తూ, గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఇన్చార్జి చెట్టి చిరంజీవి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చెట్టి చిరంజీవి మాట్లాడుతూ.. జనసేన పార్టీ బలోపేతం అనేది కేవలం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం ద్వారా కాకుండా ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య నిరంతరం ఉండటం ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి పంచాయతీలో పార్టీకి బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసి, గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటిపై ప్రజల తరఫున పోరాటం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లడంతో పాటు, జనసేన సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని చెప్పారు.మండల అధ్యక్షుడు చిట్టం మురళి మాట్లాడుతూఅనంతగిరి మండలంలోని ప్రతి పంచాయతీలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల కృషిని గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీ నుంచి జనసేన పార్టీ తరఫున సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న నాయకులు ముందుకు రావాలని చిట్టం మురళి పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లో పార్టీకి ఉన్న బలాన్ని మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు."ప్రతి గ్రామం మనదే.. ప్రతి పంచాయతీలో జనసేన జెండా బలంగా ఎగరాలి. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది" అని మురళి పేర్కొన్నారు.లి నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకుని రాబోయే ఎన్నికలకు పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు.అలాగే ప్రతి పంచాయతీలో స్థానిక పరిస్థితులు, ప్రజల సమస్యలు, పార్టీ బలాబలాలను అంచనా వేసుకుని ఎన్నికల వ్యూహాన్ని రూపొందించాలని సమావేశంలో చర్చించారు. గ్రామస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేయడం, యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై కూడా నాయకులు చర్చించారు.ఈ సమావేశానికి మండల ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంగళ, మండల కార్యదర్శి లక్ష్మణ్, వీర మహిళ రత్నప్రియ, కార్యదర్శి బుజ్జిబాబుతో పాటు వివిధ పంచాయతీలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అనంతగిరి మండలంలోని ప్రతి పంచాయతీలో జనసేన పార్టీకి బలమైన పునాది ఏర్పాటు చేయాలని నాయకులు నిర్ణయించారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశంతో అనంతగిరి మండల జనసేన పార్టీ శ్రేణుల్లో ఎన్నికల ఉత్సాహం నెలకొంది.లి రాబోయే రోజుల్లో ప్రతి పంచాయతీలో సమావేశాలు నిర్వహించి పార్టీని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు నిర్ణయించారు

# ప్రతీ కార్యకర్తకు సమయ స్ఫూర్తి ఎంతో అవసరం!..





**జనసేనపార్టీ అధ్యక్ష కార్యదర్శి లు!..**
**ములకాల సాయికృష్ణ!..**
**బాగుల అంజన్ రావు!..**

**వి.ఆర్.పురం, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రతీ కార్యకర్త సమయ స్ఫూర్తితో, అవసరాన్ని బట్టి, పరిస్థితులను అనుకూలంగా మలుచుకొని, రానున్న స్థానిక ఎన్నికల్లో అందరినీ, ఆశ్చర్యానికి గురిచేసే ఫలితాలు జనసేన పార్టీ కైవసం చేసుకోబోతుందని, జనసేనపార్టీ అధ్యక్ష కార్యదర్శిలు ములకాల సాయికృష్ణ, బాగుల అంజన్ రావు, స్పష్టం చేశారు. సోమవారం ముఖ్యకార్యకర్తలు సమావేశం రేఖపల్లిలో, జనసేన పార్టీ వీరమహిళ బాగుల ప్రమీలారాణి, అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పుట్టినరోజు రంపచోడవరం నియోజకవర్గ హెడ్ క్వాటర్ లో భారీర్యాలీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. సమయం చాలా తక్కువగా ఉంది బాధ్యతగా కలిసి పక్కావ్యూహంతో వెళ్తే,మంచి సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే మనం అనుకున్న లక్ష్యాన్నిఈజీగా చేరుకోవచ్చునని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,విజన్ ని వివరించాలని పేర్కొన్నారు. గ్రామాల వారిగా పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రతీ పంచాయతీనుంచి ఉత్సహాంగా ఉన్నకార్యకర్తలకు కొత్త భాద్యతలు ఉంటాయని సూచించారు.ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆశయ సాధనకోసం ప్రతీకార్యకర్త సైనికునిలా పనిచేసి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మన్ననలు పొందాలని సూచించారు.ఎప్పుడు ఎన్నికల వచ్చినా, జడ్పీ.టి.సి.గా, ఎం.పి.టి.సి.గా,సర్పంచ్, వార్డు మెంబర్ల గాబరిలో దిగడానికి, సిద్ధంగాఉండాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.రబ్బరు చెప్పులు వేసుకున్న ప్రతీ కార్యకర్త నాయకులుగా చూడాలనే ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆశయాన్ని మనం నిజం చేద్దామని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కార్యకర్తలు నాయకులు తదితరులు హాజరయ్యారు.

# పెద్దనాపల్లిలో రెండు అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**--రూ.24లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభం.**
**--ఎమ్మెల్యే సత్యప్రభకు,జనసేన నేత మేడిశెట్టి బాబీకు ఘన స్వాగతం పలికిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి**



**కాకినాడ జిల్లా ఆగస్టు 31(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో సుమారు రూ.24 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాలు-5, 7లను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళాభివృద్ధి,శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్,మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం నిధులతో ఈ కేంద్రాల నిర్మాణం చేపట్టారు.ప్రత్తిపాడు సెక్టార్ సీడీపీవో టి పద్మావతి ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబితో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రెండు అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య,మహిళాభివృద్ధి,శిశుసంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.చిన్నారులకు చిన్న వయసు నుంచే పౌష్టికాహారం ,ప్రాథమిక విద్య,ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు మెరుగైన వసతులతో కూడిన అంగన్వాడీ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం,సురక్షితమైన భవనం,అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అంగన్వాడీ సిబ్బంది చిన్నారుల సంరక్షణలో మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, ఏలేశ్వరం,లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు సూతి బూరయ్య,పెంటకోట మోహన్,మాజీ సర్పంచ్ బుద్ద సూర్యప్రకాష్,ఎంపీటీసీ బుద్ద సత్యవతి ఈశ్వరరావు,యువ నాయకులు బుద్ద కృష్ణ బాబు,సుంకర సత్యనారాయణ,కూటమి నాయకులు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపి,బ్యాంకు రాజు చిక్కాల లక్ష్మణరావు,కొప్పుల బాబ్జి,బస్వా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకారావు,చందువోలు రాజా,మాగాపు వీరబాబు, గంగిరెడ్ల మణికంఠ,జిగటాపు సూరిబాబు,తలపంటి బుజ్జి, పలివెల శ్రీనివాస్,పలివెల వెంకటేష్,ఆకుల నాని,వణుం మంగ, బచ్చల నాగశివ,చింతలపాటి బుజ్జి రాజు,మళ్ళ నరేష్,సప్పా అచ్చిబాబు,ఎంపీడీవో రామరాజు వర్మ,ఎంఈవో అబ్బాయి, అంగన్వాడీ సూపర్వైజర్ చక్రవేణి,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు హర్షిస్తున్నారు

**ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ**



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 31.** కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు హర్షిస్తున్నారని ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం మినిమించిలిపాడు గ్రామంలో సోమవారం జరిగిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలపై జరుగుతున్న ఇంటింటికి ప్రచారం కార్యక్రమం లో పితాని సత్యనారాయణ కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భం గామాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వం పథకాలు లబ్ది జరిగేలా చంద్రబాబునాయుడు పాలన జరుగుతున్నదన్నారు. ప్రతి పేద కుటుంబానికి వృద్ధులు ఉన్న వారికి పెన్షన్ కుటుంబానికి రేషన్ రైతు లు కు గవర్నమెంట్ చిహ్నం తో పట్టాదారు పాసు పుస్తకాలు, చదువుతున్న పిల్లలకు ఎంతమంది ఉంటే అందరకు తల్లి కి వందనం పథకం అమలు చేస్తున్నామని రైతుల కోసం అన్నదాత సుఖీభవ ఇస్తున్నామని తెలిపారు రోగులకు యన్ టి అర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఉచితం గా వైద్యం చేస్తున్నారని ఇంత ఎక్కువ సంక్షేమ పథకాలు ఇస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని తెలిపారు మినిమించిలిపాడు గ్రామం లో గ్రామస్తులు పెద్దఎత్తున పితాని కి స్వాగతం పలికారు. శాసన సభ్యులు పితాని పితాని ప్రతి ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకొంటూ అధికారులు తో వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకొన్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి కె బి కె ఎస్ రమేష్ రెడ్డి కార్యదర్శి జె బాలాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు జిల్లా టీడీపీ నాయకులు రుద్రరాజు రవి రాజు గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లా నాగేశ్వర రావు ప్రధాన కార్యదర్శి ముక్కే యేసుబాబు గౌరవ అధ్యక్షుడు నెక్కంటి సత్యనారాయణ ఉప అధ్యక్షులు ఉండ్రు లింగమూర్తి మండల బీసీ సెల్ కార్యదర్శి ముక్కే సత్యనారాయణ మండల తెలుగు యువత కార్యదర్శి బొల్లా దుర్గా ప్రసాద్ జన సేన అధ్యక్షులు ముక్కే రవి మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**- ఆపద లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్**
**- సి.ఏం.ఆర్.ఎఫ్ నుంచి రూ.3.50 లక్షల వైద్యసాయం అందజేత**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి కష్టాలను తన కష్టాలుగా భావించి సహాయం అందించడంలో ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ఎల్లవేళలా ముందుంటారు.పొందూరు పట్టణానికి చెందిన సేనాపతి అన్నపూర్ణ అనారోగ్యానికి గురై శ్రీకాకుళంలోని జేమ్స్ ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు భరించే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయం ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి సి.ఎం.ఆర్.ఎఫ్ విభాగం ద్వారా రూ.3.50 లక్షల వైద్యసాయం మంజూరు చేయించారు. ఈ మేరకు పొందూరులోని బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి స్వయంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు సీఎం చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న పేద కుటుంబానికి తక్షణమే స్పందించి, ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి లక్షల రూపాయల వైద్యసాయం అందేలా చర్యలు తీసుకోవడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.కార్యకర్తలకు కష్టం వస్తే అండగా నిలవడమే కాదు , వారి కుటుంబాలకు కూడా వెన్నుదన్నుగా ఉంటానని చేతల్లో చూపిస్తున్న నాయకుడు కూన రవికుమార్" అని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.కార్యకర్తల సమస్యలను తన సమస్యలుగా భావించి వారి కోసం ముందుండే నాయకుడిగా కూన రవికుమార్ నిలుస్తున్నారని, కార్యకర్తల మీద ఆధారపడి రాజకీయాలు చేసే నాయకులను చూసిన తమకు కార్యకర్తల కోసం నిలబడే నాయకుడిగా కూన రవికుమార్ కనిపించడం నియోజకవర్గ కార్యకర్తల అదృష్టమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ రావు, జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, మొకర యోగీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవో వీర్రాజు సేవలు ప్రశంసనీయం.



**ఆలమూరు ఆగష్టు 31(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండల డిప్యూటీ ఎంపీడీవో (జిఎస్‌డబ్ల్యూఎస్) గా షణ్ముఖ వీర్రాజు చేసిన సేవలు ప్రశంసనీయమని ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, ఎంపీడీవో ఏ రాజు, తాసిల్దార్ కందుల కుసరాజు తదితరులు పేర్కొన్నారు. వీర్రాజు పదవీ విరమణ వీడ్కోలు సభ స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఘనంగా జరిగింది.36 సంవత్సరాల పాటు తన ఉద్యోగ నిర్వహణలో అధిక శాతం ఆలమూరు మండలంలోనే వీర్రాజు చేయడం విశేషం. గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గా, పలు గ్రేడ్ల కార్యదర్శిగా పనిచేస్తూ డిప్యూటీ ఎంపీడీవోగా పదవీ విరమణ చేయడం అరుదైన సంఘటనగా పేర్కొన్నారు. ఎంతో నీతి నిజాయితీగా పనిచేసి ఎలాంటి రిమార్కులు లేకుండా పదవీ విరమణ చేయడం అందరికీ ఆదర్శనీయమన్నారు. వీర్రాజు దంపతులను పూలమాలలు, దుశ్శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎజిపి విద్యా ప్రసన్న, మండల పరిషత్ ఏవో ప్రకాష్, పలువురు ఎంపీటీసీలు, నీటి సంఘం అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, కూటమి నాయకులు, పలు మండలాల నుంచి వచ్చిన డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు,స్వర్ణ సచివాలయాల ఉద్యోగులు పాల్గొని వీర్రాజు దంపతులను ఘనంగా సత్కరించారు.

# సచివాలయ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు

- ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు సులభంగా పొందేలా చర్యలు
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్





**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ , ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన చేసిన స్వర్ణ సచివాలయం--3ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వివిధ సంక్షేమ పథకాలు, ధ్రువపత్రాలు, ఇతర ప్రభుత్వ సేవలను సచివాలయం ద్వారా సులభంగా పొందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.సచివాలయాలను కేవలం కార్యాలయాలుగా కాకుండా ప్రజలకు సేవలందించే కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.స్వర్ణ సచివాలయంగా గుర్తింపు పొందిన కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని కూన రవికుమార్ సూచించారు. సచివాలయానికి వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను సానుకూలంగా స్వీకరించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,జిల్లా టి. ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు,జిల్లా తెలుగు యువత సెక్రటరీ లోలుగు వెంకట్ , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నేపు రాము , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ, కోరుకొండ సాయికుమార్ , ఎంపీటీసీలు బాడాన హారిక, అనకాపల్లి వాణి పి.లక్ష్మి దండా రవి, దండా మురళీ, వాండ్రంగి మాజీ సర్పంచ్ బూరాడ వెంకట రమణ, ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు,పంచాయతీ ఈ. ఓ పొన్నాడ జగదీష్ ,దుంపల అప్పన్న ,సచివాలయం సిబ్బంది ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయునికి ఘన సత్కారం

- ఎద్దుల బండిపై సాంప్రదాయబద్ధంగా ఊరేగింపు
- నారాయణరావు మాస్టారుకు ఘన వీడ్కోలు
- సత్కరించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు

**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పిట్టపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ చేసిన సూరావజుర్ఘుల నారాయణరావు మాస్టారును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు పాల్గొని నారాయణరావు మాస్టారును సన్మానించారు. ఈ సందర్భంగా భానోజీ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, తన జీవితకాలంలో నారాయణ రావు మాస్టారు ఎంతోమంది విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్ది, ఉన్నత స్థానాలకు చేరుకునేలా మార్గనిర్దేశం చేశారని అన్నారు.మాస్టారు బోధించిన విద్యార్థులు నేడు సమాజంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం ఆయన సేవలకు నిదర్శనమని కొనియాడారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని నారాయణ రావు మాస్టారు తన ఉద్యోగ జీవితాన్ని అంకితభావంతో కొనసాగించి ఆదర్శంగా నిలిచారని భానోజీ నాయుడు పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన సేవలను గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు ఎప్పటికీ గుర్తుంచు కుంటారని అన్నారు. నారాయణ రావు మాస్టారుకు గ్రామ ప్రజలు వినూత్న రీతిలో వీడ్కోలు పలికారు. సాంప్రదాయబద్ధంగా ఎద్దుల బండిపై మాస్టారును కూర్చోబెట్టి గ్రామ పులిమేరల వరకు సాగనంపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉపాధ్యాయుడిపై గ్రామస్తులు, విద్యార్థులు చూపిన అభిమానం, గౌరవానికి ఈ వీడ్కోలు కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని



భానోజీ నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో డీజీఎం ఆనందరావు, మండల పార్టీ జనరల్ సెక్రటరీ మండపాక కనకారావు, నాగేశ్వరరావు, తోటి ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నారాయణరావు మాస్టారుకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా చపెండింగ్ లో ఉన్న 6400 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ను వెంటనే విడుదల చేయాలని ఆర్డీవో కార్యాలయం ముందు పిడిఎస్ ధర్నా

గుంతకల్లు ఆగస్టు 31 (ప్రజా జ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ 6400 కోట్ల రూపాయల బకాయిలు ను తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని. పీజీ విద్యార్థులకు శాపంగా మారినటువంటి జీవో నెంబర్ 77 ను తక్షణమే రద్దు చేయాలని పిడిఎస్ యు గుంతకల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఆర్డిఓ లేనిపక్షంలో ఏ.ఓ భూషణంకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా




విచ్చేసి న పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కే. భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రమణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబ ర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబా లకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం ఒత్తిడి తెస్తుంటే ప్రభుత్వం మాత్రం ప్రేక్షక పాత్ర పోషించడం దురదృ ష్టకరం. విద్యార్థుల చదువు లకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారి భవిష్యత్తు ను అనిశ్చితిలోకి నెట్టడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఫీజు రీయింబ ర్స్మెంట్ అందకపోవడంతో విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందక వచ్చిన ఉద్యోగా లకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో విద్యార్థులు కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నా రు. నాణ్యమైన భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత, వసతి వంటి ప్రాథ మిక అవసరాలను కూడా సమకూర్చడంలో ప్రభుత్వం విఫలమైంది. సంక్షేమం గురించి గొప్పలు చెప్పే ప్రభుత్వం, హాస్టళ్లలోని వాస్తవ పరిస్థితులపై వెంటనే దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3000 రూపాయ లకు పెంచాలన్నారు కాస్మోటిక్ చార్జీలు 300 పెంచాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేస్తూ. జిల్లా లో అద్దె భవనాల్లో ఉంటు న్న ప్రభుత్వ హాస్టల్స్ కు నిధులు కేటాయించి సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం గుంతకల్లు పట్టణంలో స్థానిక బీసీ హాస్టల్ కు సొంత భవనం లేక అక్కడ ఉన్నటువంటి వాతావరణం కు విద్యార్థులు భయాందోళ నకు గురై ఇబ్బందులు పడుతున్నటువంటి ఘనత ఈరోజు ఇక్కడ కనపడతా ఉంది. అదేవిధంగా పీజీ విద్యార్థుల శాపంగా మారి న జీవో నెం.77ను ప్రభు త్వం వెంటనే ఉపసంహరిం చుకోవాలి. యువగలం పాదయాత్రలో మన ప్రభుత్వ అధికారంలోకి వస్తేనే వందరోజుల్లో జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేటికి ఈ అంశం పైన విద్యాశాఖ మంత్రి ఏ మాత్రం కూడా మాట్లాడటం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 6400కు కోటి రూపాయలు తక్షణమే విడుదల చేసి.ప్రభుత్వ బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్య లు పరిష్కరించాలని మెస్ చార్జీలు,కాస్మోటిక్ ఛార్జీలు తక్షణమే పెంచాలని. ఎన్నిక ల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున వందలాదిమంది విద్యార్థులను కలుపుకొని మీ యొక్క క్యాంప్ ఆఫీస్ కార్యాలయాలను ముట్టడి స్తామని తెలియజేస్తున్నా ను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి. డి. ఎస్.యు రాయలసీమ విశ్వవిద్యాల య ప్రధాన కార్యదర్శి శివ, గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పి.అఖిల్, వి.వినోద్, నియోజకవర్గ కోశాధికారి బి.రోహిత్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు బి.భరత్, ఆర్.మధు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి.రాజేష్, పి.డి.ఎస్.యు గుంతకల్లు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పి.కమల్, తలారి సాయి, పి. డి.ఎస్. యు పట్టణ నాయకులు అరవింద, సుభాష్ ,ప్రశాంత్, సాయి, మనోజ్, మస్తాన్, ఇర్ఫాన్ తదితర నాయకు లు పాల్గొనడం జరిగింది.

## తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూములను అనర్హుల పేరు మీద చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ మాదిగ

**గుంతకల్లు ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇతను నిర్వహిస్తూ తీవ్ర అక్రమాలకు పాల్పడుతు న్నారని సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆర్డిఓ కి ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ మాదిగ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గుంతకల్లు తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా విధిలో నిర్వహిస్తూ కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను అనర్హుల పేరు పేరుమీద మారుస్తూ పాసు పుస్తకాలు మంజూరు చేస్తున్నారని, గుంతకల్లు పట్టణంలోని దోనముక్కల రోడ్డులో గల సర్వేనెంబర్ 547 మరియు మండల పరిధిలోని ప్రభుత్వ భూములను ఇతరుల పేర్ల మీద మారుస్తూ ఉన్నంత అధికారులు అక్రమాలకు పాల్పడుతూ తమ తప్పులను కప్పించుకునేందుకు ఆ తప్పులను ఎస్సీ, ఎస్టీ, బీసీ కిందిస్థాయి ఉద్యోగుల మీదకు నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారు. కావున అక్రమాలకు పాల్పడిన అధికారుల మీద కఠిన చర్యలు తీసుకొని కిందిస్థాయి ఉద్యోగస్తుల హక్కులను కాపాడాలని ఎమ్మార్పీఎస్ తరఫున తలారి వెంకటేష్ మాదిగ ఆర్డీవోను కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శంకుస్థాపన.



**పోదూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగష్టు 31.** కోడూరు మండలం గుమ్మలూరు లో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోమవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ గుమ్మలూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పడటం వలన 35 వేల మంది ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు మరింత దగ్గరయి ప్రజలకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుందన్నారు.గుమ్మలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు దాత పేరిచర్ల సూర్యనారాయణ రాజు ముందుకు వచ్చి స్థలం ఇవ్వడం అభినందనీయం అని ఆయన దాతృత్వం వెల కట్టలేనిదని అన్నారు. శంకుస్థాపన అనంతరం సూర్యనారాయణరాజును ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమం లో గ్రామ తెలుగుదేశం నాయకులు మండల తెలుగుదేశం నాయకులు వైద్యాధికారులు సిబ్బంది మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ జగ్గునాయుడు కుటుంబానికి మాజీ స్పీకర్ పరామర్శ

- పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ అమరవిల్లి జగ్గునాయుడు సోదరీమణి ఊటకములమ్మ ఇటీవల మరణించారు.ఈ విషయం తెలిసిన మాజీ స్పీకర్ , వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ఆమదాలవలస మున్సిపాలిటీ పదవ వార్డులో నివాసం ఉంటున్న వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో తమ్మినేని తో పాటు వైసీపీ నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

## రాజీతో కేసులకు త్వరగతిన పరిష్కారం

జూనియర్ సివిల్ జడ్జి బి జ్యోత్స్న




**పొందూరు,ప్రజాజ్యోతి న్యూస్:** రాజీయే మార్గమే రాజ మార్గమని ,కోర్టు కేసుల్లో ఇరు పక్షాలు రాజీ చేసుకోవడం ద్వారా డబ్బు తో పాటు సమయం ఆదా అవుతుందని జూనియర్ సివిల్ జడ్జి బి జ్యోత్స్న అన్నారు. పొందూరు కోర్టు పరిధిలోని న్యాయవాదులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించాలని కోరారు. కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించడం ద్వారా దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుండి విముక్తి లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో లో పొందూరు కోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

# బాలయ్య కొత్త సినిమాకు రెండక్షరాల టైటిల్ ఫిక్స్ సెప్టెంబర్ 6న భారీ ప్రకటన




నందమూరి నటసింహం బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో 'వీరసింహారెడ్డి' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని అందించిన ఈ కాంబినేషన్ మరోసారి చేతులు కలపడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో మొదటి నుంచే ఉంది. బాలయ్య పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లిమ్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. తాజాగా ఈ మూవీకి సంబంధించి మేకర్స్ కీలక అప్డేట్ ఇచ్చారు. సినిమా అధికారిక టైటిల్‌తో పాటు థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను సెప్టెంబర్ 6న ప్రకటించనున్నట్లు వెల్లడించారు. దీంతో నందమూరి అభిమానుల్లో ఒక్కసారిగా ఆసక్తి పెరిగింది. కోసం ఇప్పటికే రెండు పవర్‌ఫుల్ టైటిల్స్ పరిశీలనలో ఉన్నట్లు గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. (దాదా) అనే టైటిల్స్‌లో ఒకదాన్ని సినిమాకు ఖరారు చేసే అవకాశం ఉందని టాక్ వచ్చింది. బాలకృష్ణ మాస్ ఇమేజ్‌కు, గోపీచంద్ మలినేని మార్క్ యాక్షన్ ఎలిమెంట్స్‌కు ఈ రెండు టైటిల్స్ బాగా సెట్ అవుతాయని చిత్ర వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం 'దాదా' టైటిల్‌నే దాదాపుగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక క్లారిటీ మాత్రం సెప్టెంబర్ 6న రానుంది. ఆ రోజే టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించనుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. గోపీచంద్ మలినేని ఈసారి బాలయ్యను సరికొత్త యాక్షన్ అవతార్‌లో చూపించబోతున్నట్లు తెలుస్తోంది.





## శ్రీవిష్ణు నుంచి మరో కొత్త సినిమా.. కామెడీకి దూరంగా ఎమోషనల్ కథతో వస్తున్న యంగ్ హీరో!

వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న యంగ్ హీరో శ్రీవిష్ణు మరో కొత్త సినిమాను ప్రకటించారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీవిష్ణు.. ఈసారి మాత్రం సరికొత్త ఎమోషనల్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ సమర్పణలో హారికా సూర్యదేవర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కొత్త దర్శకుడు సన్నీ సంజయ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. హారికా హాసిని ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత చినబాబు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ గ్లింప్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. చిన్నప్పటి నుంచి ఎన్నో కలలు కనే ఓ సాధారణ మధ్యతరగతి అబ్బాయి.. కుటుంబ ఆర్థిక పరిస్థితులు, బాధ్యతల కారణంగా తన ఆశలను పక్కన పెట్టి సాధారణ జీవితాన్ని కొనసాగించే పరిస్థితిని ఇందులో చూపించినట్లు తెలుస్తోంది. మంచి కాలేజీలో చదవాలనే కోరిక ఉన్నా కుటుంబ పరిస్థితుల కారణంగా సాధారణ కాలేజీలో చదవడం.. జీవితంలో ఎన్నో సాధించాలని ఆశించినా కుటుంబ బాధ్యతల కోసం ఉద్యోగం చేయడం.. ఇలా ఎంతోమంది మిడిల్ క్లాస్ యువకుల జీవితాల్లో ఎదురయ్యే పరిస్థితులను ఈ సినిమాలో చూపించబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది. శ్రీవిష్ణు సినిమాలంటే సాధారణంగా కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు డిఫరెంట్ కాన్సెప్ట్‌లు గుర్తుకొస్తాయి.



# 'వేట' ఓ గ్రామీణ కథ

అశోక్ కోటిపల్లి దర్శకత్వంలో సందీప్ సరోజ్, సాత్విక జంటగా తెరకెక్కుతున్న చిత్రం 'వేట'. ఈ మూవీకి సంబంధించిన పూజా కార్యక్రమం? సోమవారం(ఆగస్టు 31) ఘనంగా నిర్వహించారు. కొణిదెల నాగబాబు, కేఎస్ రవి కుమార్, వీఎన్ ఆదిత్య, మెహర్ రమేష్, సాయి రాజేష్, ఎస్‌కేఎన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సందీప్ మాట్లాడుతూ.. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో అందరికీ పరిచయం అయ్యాను. ఈ కొత్త సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన నాగబాబుకి ధన్యవాదాలు. 'వేట' అనేది చిరంజీవి సినిమా టైటిల్. ఇది ఓ గ్రామీణ కథ. ఈ సినిమాని అందరూ సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని తెలిపారు. కాగా ఎస్‌ఆర్‌డీ ప్రొడక్షన్స్, ఈటీవీ విన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ సంగీతం అందిస్తున్నారు.




## పిల్లితో మొదలైన మిస్టరీ.. 'హతః' టైటిల్ గ్లింప్స్‌తో ఆసక్తి పెంచిన కిరణ్ అబ్బవరం!

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దాదాపు 50 మంది కొత్తవాళ్లతో తెరకెక్కిన విలేజ్ డ్రామా 'తిమ్మరాజుపల్లి టీవీ' తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన కిరణ్.. ఇప్పుడు తన బ్యానర్ నుంచి రెండో ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమయ్యారు. ఈ కొత్త సినిమాకు 'హతః' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'హతః' టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను మేకర్స్ చాలా విభిన్నంగా రూపొందించారు. వీడియో ప్రారంభంలో ఒక చీకటి వాతావరణం కనిపించగా.. ఆ తర్వాత కెమెరా ఒక డార్క్ బాక్స్ వైపు జూమ్ అవుతుంది. ఆ బాక్స్‌లో ఒక పిల్లి కనిపిస్తుంది. చివర్లో 'హతః' అనే టైటిల్‌ను రివీల్ చేశారు. అయితే అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. "×ర్ ప్త్రవ ఎ్ ఖశ్రీఅజవ శీతీ.." అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచింది. పిల్లి బతికే ఉందా? లేదా? అనే ప్రశ్నతోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించే ప్రయత్నం చేశారు. సినిమా కథ, జానర్, పాత్రలు వంటి విషయాలను ప్రస్తుతానికి పూర్తిగా రహస్యంగా ఉంచారు. 'హతః' గురించి మేకర్స్ చెబుతున్న మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని తరహా కథతో ఈ సినిమా రూపొందుతోందట. సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, కొత్త జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌తో పాటు గ్లింప్స్, క్యాప్షన్‌లోనూ మిస్టరీని కొనసాగించడంతో అసలు సినిమా ఏ జానర్‌కు చెందింది? కథ ఏంటి? అనే ప్రశ్నలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఒక్క పిల్లిని ప్రధానంగా చూపిస్తూ టైటిల్‌ను ప్రకటించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తోంది. 'తిమ్మరాజుపల్లి టీవీ' తర్వాత కిరణ్ అబ్బవరం నిర్మాణంలో వస్తున్న రెండో ప్రాజెక్ట్ ఇది.

# ఒక్క కథ కూడా ఎక్జయిటింగ్‌గా అనిపించలేదు.. రోమాంచకం బ్యూటీ అనంతిక సనిల్ కుమార్



టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో వస్తోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ రోమాంచకం. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. వేణుగోపాల్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో అనంతిక సనిల్ కుమార్, సుమంత్ ప్రభాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీ గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా అనంతిక సనిల్ కుమార్ ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది.

రోమాంచకం సినిమా గురించి మాట్లాడుతూ.. 8 వసంతాలు తర్వాత నేను చాలా కథలు విన్నా. కానీ వాటిలో ఏవీ కూడా ఎక్జయిటింగ్‌గా అనిపించలేదు. అప్పుడే రోమాంచకం స్టోరీ నా దగ్గరకు వచ్చింది. ఇలాంటి స్క్రిప్ట్ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నా. ఈ సినిమాలో సాదాసీదాగా కనిపించే అమ్మాయిగా నటించా. యూత్‌కు రోమాంచకం కనెక్ట్ అవుతుంది. ఈ సినిమాలో ప్రేమతోపాటు కామెడీ, సస్పెన్స్ ఎలిమెంట్స్ ఉంటాయంది. నేటి యువత జీవితాల్లో చోటుచేసుకుంటున్న సమకాలీన అంశాలను రోమాంచకరం ప్రతిబింబిస్తుంది. మా సినిమాను ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా వీక్షించవచ్చు. నాతో పోలిస్తే సుమంత్ ప్రభాస్ ఈ మూవీ కోసం చాలా వర్క్ షాప్స్‌లో పాల్గొన్నారు. ఆయన పాత్ర ఎంతో ఉత్సాహభరితంగా ఉంటుంది. మా మధ్య డైలాగ్స్ చాలా సహజంగా ఎక్కడా సాగదీసినట్టుగా అనిపించకుండా సాగుతాయని చెప్పుకొచ్చింది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,